

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 91 • పేజీలు : 12 • మంగళవారం 31 డిసెంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- ◆ బనకచర్లతో తెలుగుతల్లికి జలహారతి
- ◆ గోదావరి నీటిని వినియోగించుకునేలా ప్లాన్
- ◆ నదుల అనుసంధానంతో వృధానీటికి అడ్డుకట్ట
- ◆ రాయలసీమకు నీటిని అందిస్తే డెల్టాతో పోటీ
- ◆ ప్రాజెక్టులపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ◆ జగన్‌కు క్రెడిబిలిటీ లేదని చంద్రబాబు విమర్శలు
- ◆ నదుల అనుసంధానం చేస్తేనే రాష్ట్రానికి ఉపయోగం
- ◆ స్వర్ణాంధ్ర-2047లో నీటి వనరులకు ప్రాధాన్యత ఇచ్చాం
- ◆ 90శాతం ప్రాజెక్టులను టీడీపీనే ప్రారంభించింది..
- ◆ తెలుగుగంగ ద్వారా నీళ్లు తీసుకొచ్చాం..
- ◆ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేకపోవడం వల్ల..ఉత్తరాంధ్రలో నీటి సమస్య ఉంది..



# గేమ్ ఛేంజర్ కానున్న బనకచర్ల

## ఎపిని కరవు రహితంగా మారుస్తాం: సీఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ అవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బనకచర్లకు నీటిని తీసుకెళ్లగలిగితే నదుల అనుసంధానం పూర్తయినట్లేనని, ఈ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన రిజర్వాయర్ల అనుసంధానం కూడా పూర్తవుతుందని చెప్పారు. నీటిలభ్యతను బట్టి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్‌కు రోజుకు కనీసం 2 టీఎంసీలు తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి 'గేమ్ ఛేంజర్' అవుతుంది. బనకచర్లకు నీటిని తీసుకెళ్లగలిగితే నదుల అనుసంధానం పూర్తయినట్లేనని వివరించారు. ఈ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన రిజర్వాయర్ల అనుసంధానం

మిగతా 7లో

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు..!

- ◆ నగర పోలీస్ కమిషనర్ మార్గదర్శకాలు జారీ
- ◆ న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు
- ◆ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం..
- ◆ కనకదుర్గ ఫ్లై ఓవర్ పూర్తిగా మూసివేత
- ◆ వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా వ్యవహరించాలి
- ◆ రహదారులపైకి చేరి కేక్స్ కట్ చేయడం నిషేధం



**అమరావతి,డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** కొత్త సంవత్సరానికి ఆహ్వానం, ప్రస్తుత సంవత్సరానికి వీడ్కోలు పలికే 31న రాత్రి నగరంలో ఆంక్షలు విదిస్తున్నట్లు పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ

మిగతా 7లో

## విద్యార్థులపై లాఠీఛార్జి అమానుషం

- చలికాలంలో జల ఫిరంగులు ప్రయోగిస్తారా..
- బీహార్ ఘటనపై మండిపడ్డ ప్రియాంక



**న్యూఢిల్లీ,డిసెంబర్ 30 :** బీహార్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా

మిగతా 7లో

## రైతులతో చర్చలకు కేంద్రం సిద్ధం

- 3న చర్చలకు సుప్రీంకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 30 :** రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీం కోర్టు కమిటీ రైతులతో చర్చలు

మిగతా 7లో

## అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

- అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు



**లక్నో,డిసెంబర్ 30 :** ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికార నివాసం కింద శివ లింగం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా తవ్వకాలు జరుపాలని ఆయన డిమాండ్

మిగతా 7లో

# పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం



**అమరావతి,డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, సినీనటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై పవన్‌కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం

మిగతా 7లో

- ◆ గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు..
- ◆ సంధ్య థియేటర్ ఘటనలో అల్లుఅర్జున్‌ను ఏకాకిని చేశారు..
- ◆ ఈ ఘటనలో అల్లుఅర్జున్ ఒక్కడినే దోషిగా చూపారు..
- ◆ అభిమాని మృతిచెందిన తర్వాత..వెంటనే వాళ్ల ఇంటికి వెళ్లి పరామర్శించాలి..
- ◆ బన్నీ స్థానంలో ఎవరున్నా అరెస్ట్ చేస్తారు..
- ◆ పవన్ కళ్యాణ్‌ను కలిసిన దిల్‌రాజు..
- ◆ సంధ్య థియేటర్ ఘటనపై పవన్ వ్యాఖ్య



## హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

- ◆ మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్
- ◆ రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై చర్చలు

7లో

## ఎపికి రావాల్సిన బకాయిలను వసూల్ చేయాలి

- పెరుగుతున్న టెక్నాలజీతో రూపం మార్చుకుంటున్న నేరస్వరూపం
- అందుకు అనుగుణంగా పోలీసులకు అత్యాధునిక శిక్షణ కేంద్రాలు
- సచివాలయంలో సమీక్షించిన మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి,డిసెంబరు 30 (ఆంధ్రపత్రిక):** టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటున్న నేపథ్యంలో పోలీసులకు తగిన శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై సమాలోచనలు చేస్తున్నట్లు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోం మంత్రి వంగలపూడి అనిత

మిగతా 7లో

## మహిళలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్

- ◆ ఎపిలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ◆ మరో హామీని నెరవేర్చే దిశగా ఎపి ప్రభుత్వం అడుగులు
- ◆ ఉచిత బస్సు ప్రయాణం అంశంపై తీసుకుంటున్న చర్యలపై సిఎం ఆరా



**అమరావతి,డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోని మరో హామీని నెరవేర్చే దిశగా ఏపీ ప్రభుత్వం

మిగతా 7లో

## ఎపిలో భారీగా పెరిగిన లిక్కర్ ఆదాయం



- 6,312 కోట్ల రూపాయల మద్యం అమ్మకం
- ఎపి వ్యాప్తంగా భారీగా లిక్కర్ అమ్మకాలు..- జనవరి 1న మద్యం అమ్మకాలు పెరిగే అవకాశం - బార్లు,వైన్ షాపులకు కలిపి ఈ అమ్మకాలు జరిగినట్టు ఎక్సైజ్ శాఖ వెల్లడి

**అమరావతి,డిసెంబరు 30 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ సేల్స్ భారీగా పెరిగాయని ఎక్సైజ్ శాఖ చెబుతోంది.. ఏపీ వ్యాప్తంగా భారీగా లిక్కర్ అమ్మకాలు జరిగినట్టు అధికారులు చెబుతున్నారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. అప్పటి వరకు

మిగతా 7లో



## జనంలోకి జగన్..?

- విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి
- జమిలి ఎన్నికల కోసం వైకాపాలో తొందర
- త్వరగా అధికారం దక్కుతుందనే ఆశ..
- కూటమి ప్రభుత్వం విఫలమైందన్న ప్రచారం

**అమరావతి,డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** జమిలి ఎన్నికలు త్వరగా రావాలని మోదీ కన్నా..జగనే ఎక్కువగా కోరుకుంటున్నారు. ఎంత త్వరరగా ఎన్నికలు వస్తే తాను

మిగతా 7లో

## ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు



- ◆ ఎంతో కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'స్పాడెక్స్' ప్రయోగం
- ◆ విజయాలతో సత్తా చాటుతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ
- ◆ స్పాడెక్స్ ప్రయోగ స్వల్ప మార్పులు చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు..
- ◆ విజయంతో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలకాలని భావిస్తున్న ఇస్రో

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30 :** ఖగోళ పరిశోధనల్లో అద్భుత విజయాలతో సత్తా చాటుతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. ఎంతో కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'స్పాడెక్స్' ప్రయోగాన్ని చేపట్టనున్నది.సోమవారం

మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ఆధునిక భారతదేశానికి రూపశిల్పి మీనన్



ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాలల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు వారి రాజ్యాంగ సలహాదారుగా సేవలందించిన ప్రతిభాశాలి, సమర్థ అధికారి ఆయన. స్వతంత్ర భారత దేశంలో, అధికార బదిలీల కీలక పాత్ర ధారిగా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాల శాఖ కార్యదర్శిగా, తరువాత ఒడిశా గవర్నర్‌గా పని చేశాడు. దేశం లోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన ఆయన అసమాన ప్రతిభతో అత్యున్నత స్థాయి భారతీయ అధికారిగా ఎదిగాడు. ఆయనే ఆధునిక భారతదేశానికి రూపశిల్పి వి. పి. మీనన్.వప్పల పంగుణ్ణి మీనన్ (1893 సెప్టెంబరు 30 – 1965 డిసెంబరు 31) భారతీయ సివిల్ సర్వీసెస్ అధికారి. ఆయన భారత దేశపు చిట్ట చివరి లిన్లిత్‌గో, వేవెల్, మౌంట్ బాటన్ అనే చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు రాజ్యాంగ సలహాదారు అయ్యాడు. రాజ్యాంగ సలహాదారుగా, రాజకీయ సంస్కరణల కమిషనర్ గానూ పని చేశాడు. బ్రిటీష్ ప్రభుత్వం నుంచి బ్రిటీష్ ఇండియాకు స్వతంత్రం రావడంలో అత్యంత కీలకమైన అధికార బదిలీలోని భారత విభజన, భారత స్వాతంత్ర్య చట్టం, భారతదేశ ఏకీకరణ, భారత రాజ్యాంగ రచన వంటి అంశాల్లో బ్రిటీష్ ప్రభుత్వానికి, కొత్తగా ఏర్పడిన భారత ప్రభుత్వానికి సహకరిస్తూ కీలక బాధ్యతలు నిర్వర్తించాడు.బ్రిటీష్, భారతీయ అధికారులచే విశ్వసించబడిన మీనన్ ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చాడు. ఒట్టప్పలంలోని పనమన్న వద్ద 1893 సెప్టెంబరు 30న జన్మించాడు. 13 సంవత్సరాల వయస్సులో, నిర్మాణ కార్మికుడిగా, బొగ్గు గని కార్మికుడిగా, ఫ్యాక్టరీలో వరుసగా పని చేయడానికి పాఠశాలను విడిచి పెట్టాడు. 8వ తరగతి వరకు మాత్రమే చదివిన మీనన్, రెండు వేళ్లతో టైప్ చేయడం నేర్చిన తరువాత, 1929లో సిమ్లాలో భారత పరిపాలనలో హోం శాఖలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరాడు.1947 నాటికి, మీనన్ వైస్రాయ్ సిబ్బందిలో అత్యంత సీనియర్ పోస్టుకు ఎదిగాడు, మౌంట్ బాటన్ విశ్వాసాన్ని, ప్రేమను పొందాడు.స్వాతంత్ర్యానికి ముందు భారత గవర్నర్ జనరల్‌కు రాజ్యాంగ సలహాదారుగా మారారు. అంతకు ముందు, బ్రిటిష్ వలస రాజ్యాల సంస్కరణ కార్యాలయంలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించాడు. 1942–47 మధ్య సంస్కరణల కమిషనర్‌గా పనిచేశాడు. 1946లో బ్రిటిష్ వైస్రాయ్‌కు రాజకీయ సంస్కరణల కమిషనర్‌గా నియమితుడయ్యాడు.1947–51 సంవత్సరాలలో రాష్ట్ర మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా నియమించబడ్డాడు. మౌంట్ బాటన్ ప్రణాళికకు ప్రత్యామ్నాయంగా దేశ విభజనకు సంబంధించి ఆయన రూపొందించిన ముసాయిదా, ముఖ్యంగా ముగ్గురు ప్రముఖులు...నెహ్రూ, పటేల్, మౌంట్ బాటన్ల ఏకకాల ఆమోదం పొందింది. భారత బ్రిటిష్ ప్రభుత్వానికి రాజ్యాంగ సలహా దారుగా, స్వాతంత్ర్యం అనంతరం, అధికార మార్పిడి, రాష్ట్రం యొక్క రాజ్యాంగ విషయాలు, ప్రధానంగా సార్వభౌమాధికారం, పాలన, ఫెడరల్ యూనియన్, యూనిట్ల మధ్య అధికార పంపిణీకి సంబంధించిన విధానాలపై మీనన్ చేసిన కృషి అనన్య సామాన్యం. భారత దేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిన ప్రసిద్ధ ప్రణాళికను సిద్ధం చేసింది మీనన్. తన పుస్తకం 'ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ ఇన్ ఇండియా'లో, ప్రత్యామ్నాయ ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయడానికి తనకు రెండు లేదా మూడు గంటలు మాత్రమే సమయం ఎలా పట్టిందో గ్రంథస్థం చేశాడు. ఆయన ప్రణాళికను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మహమ్మద్ అలీ జిన్నా అంగీకరించారు.మీనన్ సర్దార్ పటేల్‌తో కలిసి 500 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలను యూనియన్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంపై పనిచేశాడు. ఈ విషయంలో వాస్తవంగా పటేల్ కన్నా మీనన్ చేసిన కృషియే ఎక్కువ. మంత్రిత్వ శాఖ మరియు వివిధ భారతీయ రాచరిక పాలనల మధ్య మంచి సంబంధాన్ని పెంపొందించడానికి దౌత్యాన్ని ఉపయోగించాడు. పటేల్ రాయబారిగా వ్యవహరించాడు. భావి భారత స్వతంత్ర దేశానికి ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించడానికి అయిష్టంగా ఉన్న రాజులు, పాలకులతో ఒప్పందాలు కుదుర్చుకున్నాడు. మీనన్ తన రచనలైన రెండు సంపుటాలలో స్వతంత్ర్య భారతదేశం, పాకిస్తాన్ రెండు సార్వభౌమ రాజ్యాల ఆవిర్భావానికి దారితీసిన సంఘటనల చారిత్రక నేపథ్యం వివరించారు. 500 పైగా రాచరిక రాష్ట్రాలను స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయడంలో ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కు సహాయం చేసిన ఘనత వహించిన మీనన్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు. ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. ఆయన స్థాపించిన విపి మీనన్ అవార్డు మాత్రమే గుర్తుగా ఉంది. బ్రిటీష్ మరియు స్వతంత్ర భారత దేశ సమర్థ అధికారి, డిసెంబర్ 31, 1965న 72 సంవత్సరాల వయస్సులో బెంగళూరులోని కంటోన్మెంట్‌లోని కుక్‌టౌన్‌లో మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల

# వెలుగులు విరజిమ్మే దివ్వెలమౌదాం

పాత సంవత్సరానికి వీడ్కోలు కొత్త సంవత్సరానికి స్వాగతం కొంగొత్త ఆశలతో కొంగొత్త ఆశయాలతో ఆకాంక్షలతోసుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో ఆత్మీయత అనురాగంతో ఆప్యాయత అభిమానంతోఆదరణ ఆనందంతోఛందాలు అనుబంధాలతో ఆర్ధత సౌహార్ధతతో సహకారం సమన్వయంతో సహనం సంఘీబావంతోసమత మమత సమైక్యతతోసామరస్యత మానవీయత పరిమళాల భరిత భవితకు భద్రతకు నూతన వత్సరం బాట కావాలి కుళ్ళు కుట్రల కుతంత్రాల కుయుక్తుల ఆట కట్టాలిపగలు పంతాలు కల్మషం కాఠిన్యం కలహాల కట్టడితో కల్తీ కాలుష్యాలును అరికట్టాలి అగ్రవాదం ఉగ్రవాదం ఉన్మాధం అంతరించి స్వచ్ఛభారత్ స్వయం సమృద్ధ స్వాభిమానభారత్ అవతరించాలి అప్రమత్తతే ఆయుధంగా అవినీతి కట్టడికైక దులుదాం నేరమయ రాజకీయాలుఅడ్డుకొని పాలనలో పారదర్శనికతకు పెద్దపీట వేసి ప్రగతిలో ప్రజాభాగస్వామ్యాన్ని పెంచుదాం కుల మత వివక్షలుఅక్రమాలు అన్యాయాలుకుట్రలు కుయుక్తులులేని దోపిడి రహితసమాజం కోసం మాన భంగాలు మానవ అక్రమరవాణడ్రగ్స్ లింగ వివక్షలైంగిక వేదింపులు ఆడవారిపై అత్యాచారాలుఅరికట్టే వసుదైక కుటుంబం ఆవిర్భావం కోసం ప్రతిన పూనుదాంప్రగతి శీల సమాజస్థాపనకు పునరంకిత మౌదాం పేదరికం అసమానతలుఅంటరానితనం ఆకలి చావులు లేని అభివృద్ధిభారత్ కై పాటుపడుదాం మనోవ్యాకులతను ఎదుర్కొనే ధైర్యమే మానవాళికి ఆయిధం కావాలి సంపూర్ణ ఆరోగ్యంఆనందంతో సంతోమానవమనుగడ సాధిద్దాం.వెలుగులు విరజిమ్మే దివ్వెలమైదాం.

నేదునూరి కనకయ్య

# దాతృత్వానికి ప్రతిరూపం బుడ్డా వెంగళరెడ్డి



కర్నూలు జిల్లా కోవెలకుంట్ల తాలూకాలోని ఉయ్యాలవాడ గ్రామం ఇరువురు విశిష్ట వ్యక్తులకు జన్మ స్థలంగా నిలిచింది. బ్రిటిషు వారి నెదిరించి 1846లో ఉరికంబ మెక్కిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి ఒకరైతే, 1900 సంవత్సరంలో తుది శ్వాస వరకూ మూర్తీభవించిన దాతృత్వంగా పేరొందిన బుడ్డా వెంగళరెడ్డి మరొకరు. ఉయ్యాల వాడ నరసింహారెడ్డి బ్రిటీష్ వారితో పోరాడి పేరు తెచ్చుకుంటే, ప్రభు త్వంతో సఖ్యతగా మెలుగుతూనే ప్రజలకు సేవ చేశాడు అదే ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బుడ్డా వెంగళరెడ్డి. తన దాతృత్వంలో అప్పటి బ్రిటీష్ రాణి క్వీన్ విక్టోరియానే ఆకట్టుకున్న వ్యక్తి బుడ్డా వెంగళరెడ్డి.ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని 'రేనాడు సూర్యుడు' అంటారు. బుడ్డ వెంగళ రెడ్డిని 'రేనాటి చంద్రుడు' అంటారు. సిపాయిల తిరుగుబాటుకు ముందే తెల్ల దొరల తలలు తెగిన అరివీర భయం కరుడు నరసింహారెడ్డి అయితే ఎముకలేని చేయి కలిగి అభినవ దానకర్ణుడు అని పేరెన్నిక గన్నారు వెంగళ రెడ్డి. బుడ్డా వెంగళరెడ్డి (జనవరి 1, 1840 – డిసెంబరు 31, 1900) కర్నూలు జిల్లా, ఉయ్యాలవాడ గ్రామంలో సంపన్న రైతు కుటుంబంలో నల్లపురెడ్డి, వెంకటమ్మ దంపతులను జన్మించారు. పెద్దగా చదవక పోయినా తల్లినుండి దానగుణాన్ని, దాని గొప్పదనాన్ని గ్రహించారు. సంతానం కలుగ నందున తన తమ్ముని కుమారుని దత్తత తీసుకున్నారు. బాల్యం నుండే దానగుణం ఆయన వెంట నడిచింది. ఆపన్నులకు ఆసరా అందించడమే ఆయనకు నిత్య కృత్యంగా మారింది.కరవు బారిన పడిన పేదలకు తన ఆపన్న హస్తం చాచి కడుపు నిండా అన్నం పెట్టి కలియుగ దానకర్ణుడని పేరుపొందిన బుడ్డా వెంగళరెడ్డి. తనకు ఉన్నాదంతా దానం చేసిన మహానుభావుని దాతృత్వానికి పరాయి పాలకులు సైతం ఆశ్చర్య పోయారు. అందుకే విక్టోరియా మహారాణి ఆయన సేవలను గుర్తించి బంగారు పతకాన్ని బహుమానంగా ఇచ్చింది.బుడ్డ వెంగళరెడ్డి (1840 – 1900) 1866 కాలంలో సంభవించిన డొక్కల కరువు కాలంలో తన ఆస్తినంతా ధారపోసి ఎంతోమంది ప్రాణాల్ని కాపాడిన మహా దాత. పలు ప్రాంతాల నుండి తండోప తండాలుగా ఉయ్యాలవాడ చేరి రెడ్డిని ఆశ్రయించారు. వారి దీన స్థితిని అర్థం చేసుకున్న రెడ్డి ఇంట్లో ఉన్న ఆరు పుట్ల ధాన్యాన్ని గంజి కాయించి వేలాది కుటుంబాల ఆకలి తీర్చారు. పూటకు ఎనిమిది వేలకు తక్కువ కాకుండా ఈ కరవు కాలంలో బుడ్డ వెంగళరెడ్డి కరవు పీడితులైన ప్రజలకు మూడు నెలల పాటూ అన్న వస్త్రాలు ఇచ్చి కన్న తండ్రి లాగా కాపాడాడు. రాయల సీమలో పుట్టిన అపర దానకర్ణుడు వెంగళరెడ్డి. వంటమనిషి గంగన్న ఆకాలంలో చేసిన సేవలకు మెచ్చిన రెడ్డి అతనికొక బంగారు కడియం తొడిగి సత్కరించారు. అనంతర కాలంలో స్వగ్రామంలో పాఠశాలను నెలకొల్పి విద్యాదానం చేశారు.రెడ్డి సేవలను గుర్తించి విక్టోరియా బంగారు పతకాన్ని బహూకరించింది. ఢిల్లీలో 1877 జనవరి 1వ తేదీన జరిగిన సన్మాన సభలో బంగారు పతక బహూకరణ జరిగింది. ఆ బంగారు పతకముపై క్రింది విధంగా చెక్కబడింది. "1866వ సంవత్సరంలో సంభవించిన క్షామకాలమందు, నిరాధా రంగా నుండిన, తన స్వదేశస్థుల పట్ల జరిపించిన ఉత్కృష్ట ఔదార్యంనకు హర్ మైజెస్టి రాణిగారి వల్ల చేయబడిన శ్రేష్టమైన గణ్యతకు ఆనవాలుగా బుడ్డా వెంగళరెడ్డి గారికి బహుమాన మివ్వబడినది." ప్రభుత్వం ఈయన్ను ప్రొవిన్సియల్ జ్యూరీ యొక్క సభ్యునిగానూ, మద్రాసు గవర్నరు కౌన్సిల్ గౌరవ సభ్యుని గానూ చేసింది. ఆయన చేసిన దానాలు అపూర్వాలు, అసమానాలు, నిత్య జ్ఞాపకాలు. రెడ్డి ప్రతి సంవత్సరం శివరాత్రి నాడు స్వగ్రామంలోని అగస్తేశ్వర దేవాలయంలో ఉత్సవాలు జరిపి, పండితులను సత్కరించి, అన్నదా నాలు చేసేవారు.మహాదాతగా పేరుగాంచిన వెంగళ రెడ్డి 1900 డిసెంబరు 31న ఈ లోకాన్ని వదిలి వెళ్ళినా, ఆయన కీర్తి ఆచంద్రతారార్కంగా నిలుస్తుంది. ఆయనను జ్ఞాపకం చేసుకుంటూ ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజలు వివిధ జానపద కళలలో ఆయన గొప్పతనాన్ని కీర్తిస్తుం టారు. వెంగళరెడ్డి దాతృత్వమూ కావ్యవస్తువు అయ్యింది. జాన పదులు వెంగళరెడ్డి మీద పాటలు కట్టి పాడుకున్నారు. కవులు, రచయి తలు కావ్యాలు, నవలలు, నాట కాలు, బుర్రకథలు రచించారు. ఎందరో పరిశోధనలు చేశారు. బుడ్డా వెంగళరెడ్డి దాన గుణం , గొప్పతనం గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# రైతుభరోసాపై కొలిక్కిరాని కసరత్తు

రైతుభరోసాపై ఇప్పటికీ ప్రభుత్వం వద్ద స్పష్టత కానరావడం లేదు. అసలుసిసలు రైతులకే భరోసా అని ప్రచారం చేస్తున్నా..అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. ఏడాదైనా విధివిధానాలు రూపందించలేదు. భూమి ఉన్నంత మాత్రాన భరోసా ఇవ్వకుండా సన్నచిన్నకారు రైతులను గుర్తించి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం లేకుండా చేయాలి. సంక్రాంతి పండుగ తర్వాతే అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించగా.. దీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినా విధివిధానాలపై స్పష్టత లేదు.సాగుభూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకూ అమలు చేయాలనే దానిపై ఓ స్పష్టతకు ఇంకా రానట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరోసారి భేటీ అయ్యి చర్చించనుంది. అటు.. ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసాకు అనర్హులుగా ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. సచివాలయంలో రైతు భరోసాపై ఆదివారం సబ్ కమిటీ భేటీ అయ్యింది. కమిటీ ఛైర్మన్ భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, కమిటీ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రైతు భరోసా ఇచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందించేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై మంత్రులు కసరత్తు చేశారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకూ రైతు భరోసా అందించిన తీరు.. క్యాబినెట్ సబ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారంపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే, రైతు భరోసా విధి విధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది.

# పూజా విధానంతోనూ యోగ



పూజ అనేది కూడా ఒక యోగ పక్రియ. మనసుతో చేసే వ్యాయామం. మన తెలివితేటలు, జ్ఞానం పెరగడానికి ....మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే పక్రియ.దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ పక్రియ.రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట. ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు.అది నాలికకు ఎక్సర్‌సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది. పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పండి. మన హిందూ ధర్మాన్ని ప్రోత్సహించండి.అదే సమయంలొ మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండే విధంగా పిల్లలను తయారు చేయాల్సిన భాధ్యత కూడా పెద్దవారిపై ఉంది.....దేవుడంటే ఏంటి? పూజ చేయకపోతే ఏమవుతుంది? అని...చిన్నపిల్లలే కాదు ..నేడు చదువుకున్న పెద్దవాళ్ళు కూడా అడిగే ప్రశ్న ఇది. మన వాళ్లు వెంటనే చెప్పే సమాధానం.. ' అలా మాట్లాడితే కళ్లుపోతాయి' అని .మనకు భవవంతుని గురించి అవగాహన లేనప్పుడు... చెప్పడం చేతగానప్పుడు ... మనం వాడే మాట అదే!. కళ్ల పోగొట్టడానికి దేవుడేం శాడిస్ట్ కాదు గదా !. మనం చెప్పాల్సిన సమాధానం అది కాదు. తెలియని వారికి అలా చెప్పడం వల్ల ...వారికి దేవునిపై మనసు విరిగే ప్రమాదం ఉందని గ్రహించాలి.

# రుణాల ఎగవేతదారులపై చర్యలేవీ!

మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశం కోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు. బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణ బకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ–1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది. అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించ గలదు.

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

సి.బెళగల్, డిసెంబర్ 30 (ఆంధ్రప్రత్రిక) : కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు మంగళవారం నూతన సంవత్సరం వేడుకల సంబంధించిన ఈ క్రింది సూచనలను తెలిపారు. బెళగల్ పోలీసు స్టేషన్ పరిధిలో 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉంది.అమలులో ఉంది. మద్యం తాగి వాహనం నడపడం మోటర్ వాహనాల చట్టం 185 ప్రకారం నేరం, ప్రకారము దానికి రూ. 10,000/- జరిమానా లేక 6 నెలల జైలు శిక్ష. డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుంది. మద్యం షాపులు గవర్నమెంట్ అనుమతించిన సమయం వరకే తెరచి వుంచాలి. మైనర్లు వాహనాన్ని నడపకూడదు. వాహన యజమానులపై మరియు వారి తల్లిదండ్రుల పైన చట్టపరమైన చర్యలు ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసివేయకూడదు. అలా సైలెన్సర్లు తీసివేసిన వాహనాలను, వాహనాల యజమానులను, నడిపినా వారి పై చట్టపరమైన చర్యలు వాహనాలను అధిక వేగంతో, ప్రమాదకర డ్రైవింగ్ మరియు ప్రజా ప్రదేశాల్లో రేసింగ్ చేయడం కూడా మోటర్ వాహనాల చట్టం సెక్షన్ 183,184 ప్రకారం శిక్షార్హం. వేడుకల పేరుతో మహిళల పట్ల, ఇతర వాహనదారుల పట్ల అసభ్యకంగా, అమర్యాదగా ప్రవర్తించరాదు. కొందరు వ్యక్తులు శుభాకాంక్షలు చెప్పు నెపము తో ఈవ్ టీజింగ్, స్నాచింగ్ చేయుటకు అవకాశాలు ఉండవచ్చును, కావున మహిళలు జాగ్రత్తగా వుండవలెను. పోలీసు వారికి వెంటనే సమాచారం తెలియజేయాలి. 10. ఎవరైనా నూతన సంవత్సర ఈవెంట్స్ కార్యక్రమములు నిర్వహించదలచుకుంటే ముందుగా కర్నూలు S.D.P.O అనుమతి తీసుకొనవలెను. అట్టి వారికి 01:00 AM వరకు షరతుల మేరకు అనుమతి ఇస్తామన్నారు రోడ్లపైన ట్రాఫిక్ జామ్ చేసి, కేకులు కట్ చేయరాదు. అలా చేసిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు 12. 14. రోడ్లపైన గాని, రోడ్ల జంక్షన్లలో గాని ఏలాంటి క్రాకర్స్ (టపాకాయలు ) పేల్చిన ఏడల ప్రకారము వారిపై ఏ ఇతర న్యూసేన్స్ వలన ప్రజల శాంతియుత జీవితానికి భంగము కలిగించిన, ఎక్కడైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిమ్మారెడ్డి తెలిపారు.

**కోదండరామాలయంలో విశేష ఉత్సవాలు**

తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో జనవరి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి 4, 11, 18, 25వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీసీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం, సాయంత్రం 5 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జనవరి 13న పౌర్ణమి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహిస్తారు. జనవరి 14న పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. జనవరి 29న అమావాస్య సందర్భంగా ఉదయం 8 గంటలకు సహస్ర కలశాభిషేకం జరుగనుంది. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనసేవ నిర్వహిస్తారు.

# రాజ్యాంగ విలువలను భారతీ జనతా పార్టీ వల్ల నాశనం

## సీపీఎం మాజీ ఎమ్మెల్యే



ఎమ్మిగనూరు. డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక) రాజ్యాంగంలో వున్నటువంటి రిజిస్ట్రేషన్లు కు రాష్ట్రాల హక్కులు పంచుకొనే సెక్యూరిజం ప్రమాదం ఫెడరల్ వ్యవస్థపై నాశనం కాబట్టి రాజ్యాంగ మౌలిక వసతులు విలువలను బారతీ జనతా పార్టీ నాశనం చేస్తుందనే విమర్శలు ఘాటుగా వున్నాయని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పేర్కొన్నారు. సోమవారం సిపిఎం 23వ జిల్లా మహాసభలను పురస్కరించుకొని మాచని సోమప్ప మెమోరియల్ హాల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తో పాటు బిజెపిలోని ఎవరికి రాజ్యాంగం పట్ల అంబేద్కర్ పట్ల గౌరవం లేదని వారికి మనుధర్మ శాస్త్రం పై మాత్రం నమ్మకం ఉందన్నారు. సీపీఎం. సీపీఐ వామపక్షాలు అమిత్ షా రాజనామ చేయాలని దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానున్నాయన్నారు .అంబేద్కర్ అవమానించిన తర్వాత ఈ రాజ్యాంగాన్ని కాపాడు తారని భారతీయ జనతా పార్టీ పై పూర్తిగా నమ్మకాన్ని కోల్పోం యిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం విలువలకు ప్రతీక. విధిగా రాజ్యాంగ అంశాలను సర్వశ్వం రచయితగా వ్రాశారు. ఇప్పటికే సిపిఎం సిపిఐ వాంపాశాలతో పాటు దళిత సంఘాలు కూడా ఈ పోరాటానికి మద్దతు ఇచ్చాయన్నారు. ఇంకో అంశం ఏంటంటే రాష్ట్రంలో జిల్లాలో విభజన తర్వాత 26 జిల్లాలో అత్యంత వెనుకబడిన జిల్లా కర్నూలు జిల్లా మాత్రమే అని, గతంలో అనంతపూర్ ఉమ్మడి జిల్లా వెనుకబడి ఉన్నప్పటికీ కియా కార్ల పరిశ్రమ, హంద్రీనీవా నీరు రావడంతో, పండ్ల పంట అభివృద్ధి చెందడంతో అక్కడ వాతావరణం మారింది అన్నారు. కర్నూలు జిల్లా మీదగాని తుంగభద్ర నదీ జలాలు సముద్రం పాలవుతున్న, ఈ జిల్లాలో అనేక వేల ఎకరాలకు సాగునీరు అందించలేక పోతున్నామని. అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొందన్నారు. ఈ జిల్లాలో వందలాది గ్రామాల నుండి ఆరు నెలల పాటు గ్రామాల్లో ఉంటే ఆరు నెలలు బతుకుబాట కోసం హైదరాబాద్ బెంగళూరు బొంబాయి లాంటి దూరపు ప్రాంతాలకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు.78 సంవత్సరాల స్వాతంత్ర ఫలాల తర్వాత కూడా వలస వెళ్తున్నారంటే ఈ రాష్ట్రాన్ని పాలించిన పాలకుల ఈ జిల్లా ప్రయోజనాలు ఏమాత్రం కాపాడారో తేటతెల్లమ వుతుందన్నారు. ఈ సిపిఎం జిల్లా మహాసభలు ఈ జిల్లాలో సాగునీరు తాగునీరు ప్రాజెక్టుల సాధన పరిశ్రమల సాధన నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పన ఉద్యోగ కల్పన పరిశ్రమల కల్పన వలసల నివారణకు తీర్మానాలు చేసి భవిష్యత్ పోరాటాలు చేస్తామన్నారు. సిపిఎం నాయకులు గోవిందు హనుమంతు మాట్లాడుతూ తాలూకాలోని గురు రాఘవేంద్ర ప్రాజెక్టు పథకాన్ని పునరుద్ధరణ చేయాలని, టెక్స్టైల్ పార్కు ఏర్పాటుచేసి ఉపాధి కల్పన చేయాలని, పట్టణంలోని రోడ్లు డ్రైనేజీ సమస్యలను తీర్చాలని, తాగునీటి కొరకు కొత్త నీటి పైపులైను ఏర్పాటు చేయాలని, స్పిన్నింగ్ మిల్ తెరిపించాలని ఆర్డీఎస్ కుడికాల్వ పూర్తిచేసి సాగునీరు తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు పిఎస్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష



తిరుమల, డిసెంబర్ 30, ( ఆంధ్ర పత్రిక )తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేది వరకు జరిగే పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సీవీఎస్వో శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి సోమవారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో టీటీడీ అధికారులు, పోలీసులకు వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి రోజుల్లో పోలీసుల సమన్వయంతో వాహనాల రాకపోకలు సజావుగా ఉండేలా చర్యలు చేపట్టి తిరుమలలో ప్రత్యేక పార్కింగ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దర్శన టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే దర్శనాలు ఉంటాయని అవగాహన కల్పించేందుకు రేడియో మరియు బ్రాడ్‌కాస్టింగ్, సోషల్ మీడియా, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు, ఎస్వీబీసీ ప్రోమోలు, సూచిక బోర్డుల ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆ పది రోజుల్లో దర్శనం కోసం ఎక్కువ సేపు వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు టోకెన్లు లేదా టికెట్ల పైన ఉన్న నిర్దేశిత తేదీ-సమయం ప్రకారం మాత్రమే భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని ఆయన నొక్కి వక్కాణించారు. వాహనాల రద్దీని నివారించడానికి పార్కింగ్ స్లాట్‌లను వికేంద్రీకరించాలని, దాదాపు 13,000 వాహనాల కోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గరుడ సేవ తరహాలోనే రామ్ భగీచా వద్ద ఎక్కువ సంఖ్యలో బగ్గీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వైకుంఠ ఏకాదశి రోజున సరైన భద్రతా ఏర్పాట్లు ఉండేలా చూడాలని, స్థానిక పోలీసులతో పాటు ఆక్టోపస్ టీమ్ సేవలను కూడా ఉపయోగించుకోవాలని టీటీడీ భద్రతా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, ఇతర టీటీడీ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులో మండల తాసిల్దార్ కే.మహేష్ కుమార్

## భూ అవకతవకల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం




ఐరాల, డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక) : మండల పరిధిలోని నాంపల్లి రెవెన్యూ గ్రామంలో తాసిల్దార్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం రైతుల భూ సమస్యలను కాపాడటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాల్లోని భూ సమస్యలు రైతు భూ సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి అర్జీల ద్వారా తెలియజేసిన వాటిని రెవెన్యూ రికార్డులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సర్పంచ్ స్వర్ణ మాట్లాడుతూ ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని వారి యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐరాల మండలం మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు, నాంపల్లి సర్పంచ్ స్వర్ణ, ఇరువారం పల్లి సర్పంచ్ సులోచన, పంచాయతీలోని రైతులు, రెవిన్యూ సిబ్బంది, అటవీ శాఖ, ఎండోమెంట్, రిజిస్ట్రేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం



పాలసముద్రం నవంబర్ 30(ఆంధ్ర పత్రిక) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల సంక్షేమ కో-ఆపరేటివ్ ఆర్థిక సంస్థ చైర్మన్., డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ అధ్యక్షతన., 12 గంటలకు, తాడేపల్లి లోని ఏపీ రాష్ట్ర ఎస్సీ మాల సంక్షేమ కోపరేటివ్ ఆర్థిక సంస్థ., ఆఫిసు నందు., బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం జరిగింది., ఈ కార్యక్రమానికి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఏపీ మాల సంక్షేమ కోఆపరేటివ్ ఆర్థిక సంస్థ, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపి, దృశ్యాలువాతో ప్రతి ఒక్కరిని %ణతీ% యుగంధర్ పొన్న సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నమాలై, వెదురుకుప్పం మండలం గొడుగు చింత పంచాయతీ సర్పంచ్ మధు, కార్వేటి నగరం మండలం, తీపి అగ్రహారం పంచాయతీ సర్పంచ్ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలి

## ఎస్సి జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చింతామణి

డోన్, డిసెంబర్ 30( ఆంధ్ర పత్రిక): విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఎస్సీ జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చింతామణి విద్యార్థులకు పిలుపునిచ్చారు.



పట్టణంలోని ఎస్సీ బీసీ హాస్టలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు హాస్టల్లో నెలకొన్న సమస్యలను, వారి కల్పించాల్సిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బిసి సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ముస్తాక్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుర వసతి గృహంలో సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్నందు వల్ల విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించి అటు ఉద్యోగులకు, పాఠశాలలలోని ఉపాధ్యాయులకు కూడా మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మధు, ట్యూటర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్యాలతో

# చెలగాటమాడుతున్న న్యూ మారుతి హెూటల్

## తనిఖీలకు నోచుకోని హెూటల్స్,పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్

శ్రీకాళహస్తి, డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక ): శ్రీకాళహస్తి పట్టణంలోని పలు హెూటల్స్, పలు రెస్టారెంట్లను కల్తీ ఆహార పదార్థాలను వినియోగిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న న్యూ మారుతి హెూటల్ లో నాణ్యత, శుభ్రత, సూచిక లేని ఆహారాన్ని ప్రజలకు అందిస్తూ నిలువునా దోచేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓ వ్యక్తి చికెన్ బిర్యాని తిని వాంతులు చేసుకుని అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. నిలువ ఉంచిన ఆహార పదార్థాలను, వాడిన నూనె మళ్ళీ మళ్ళీ వాడడం వల్లే ఇలా జరుగుతుందని విమర్శలు ఉన్నాయి. ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీకాళహస్తిలో హెూటల్స్ లో భక్తులను, ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. తనిఖీలు నిర్వహించాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ తిరుపతి కే పరిమితమయ్యారు. నెలవారి మామూలు ఇస్తుంటాం.. మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని ధీమాతో హెూటల్స్, రెస్టారెంట్స్, దాబాలు అందిన కాడికి దోచుకుంటూ ప్రజల ఆరోగ్యాలను గుల్ల చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.




# అమిత్‌షాను వెంటనే మంత్రి వర్గం నుండి తొలగించాలి

గూడూరు, డిసెంబర్ 30 (ఆంధ్రప్రత్రిక) : రాజ్యసభలో కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం అని సిపిఎం ఆర్గనైజర్ జోగి శివ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద సీపీఐ , సిపిఎం నాయకులు కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జోగి శివ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ను రాజ్యసభ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు సమంజసం కాదు అని పేర్కొన్నారు. బీజేపీ రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని తెలిపారు. దేశ ప్రజలందరికి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిజెపి కేంద్ర క్యాబినెట్ నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , సీపీఎం నాయకులు , శ్రీనివాసులు , వెంకట రామి రెడ్డి , సురేష్, అడపాల ప్రసాద్, బి.వి.రమణయ్య, పా మంజి మణి ,చంద్రయ్య , ముత్యాల య్య, గుర్రం రమణయ్య , సీపీఐ నాయకులు ప్రభాకర్ , శశి , కాలేశా, చంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలు

చౌడేపల్లి, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక) : రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్ర గాయాల పాలైన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. చౌడేపల్లి బోయకొండ,ప్రధాన రహదారులు చిన్న కొండ మరి,సమీపంలో నిమనపల్లి,నుంచి వస్తున్న టూ వీలర్ ను మదనపల్లి వైపు వెళ్తున్న కారు ఢీకొన్నది.ఈ ప్రమాదంలో గంగవరం మండలం కీలపట్ల కు చెందిన రెడ్డప్ప, శివకుమారిలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వాళ్ళని ఎస్సై నాగేశ్వరరావు, చొరవ తీసుకొని 108 సాయంతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# కారు ఢీకొని వృద్ధుడి మృతి



చౌడేపల్లి, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక) : కారు ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు. చౌడేపల్లి,పలమనేర్,ప్రధాన రహదారులు దుర్గ సముద్రం,వద్ద రోడ్డు దాటుతున్న దుర్గ సముద్రం చెందిన చంగన్న 62 అక్కడికక్కడే మృతి చెందాడు.తొలుత వృద్ధుడిని ఢీకొన్న వాహనం గుర్తు తెలియకుండా పోయింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి,దుర్గ సముద్రం కు చెందిన కారుగా భావించి వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

# కోకో పంటకు ప్రభుత్వ రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోండి

## మండల ఉద్యానవన శాఖ అధికారని సాగరిక

బంగారుపాళ్యం, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక) : మూడు సంవత్సరాల పై ఉన్న కొబ్బరి తోటలో అంతర పంటగా కోకో పంటను చేసుకోవచ్చునని ఉద్యాన శాఖ అధికారిని సాగరిక తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొబ్బరి పంటలో అంతర్ పంతగా ఎకరాకు 200 మొక్కలు నాటుకోవాలి, ఉద్యాన వన శాఖ నుండి ప్రైవేట్ కంపెనీని నుండి రైతులకు మొక్కలు అందజేయబడతాయి.18 రూపాయల ధరతో మొక్కలు రైతులకు అందుబాటులో ఉంటాయి కోకో పంట నుంచి బీన్స్ పంటను నేరుగా కంపెనీ వాళ్ళే కొనుగోలు చేస్తారని ఎకరా కోకో పంటకు ప్రభుత్వం 20,000 రూపాయల ఒక హెక్టర్ రాయితిని అందిస్తుంది.మొదటి సంవత్సరము 12 వేల రూపాయలు రెండవ సంవత్సరం నాలుగు వేల రూపాయలు మూడవ సంవత్సరం నాలుగు వేల రూపాయలను అందిస్తుంది.నికరంగా ఆదాయం నాటిన మూడు సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు కోకో పంట నుంచి ఆదాయం వస్తుంది.రైతులందరూ ఈ పంటను సాగు చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో కోకో పంట మెండోలిజ్ కంపెనీ నుండి మనోజ్,తవణంపల్లి వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్,రైతు సేవా సంఘం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



# రామకుప్పం మండల సంచార జాతులు కార్యవర్గ ఎన్నిక



రామకుప్పం, డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక) : రామకుప్పం మండల సంచార జాతుల సంఘం కార్యవర్గ ఎన్నికలను రాష్ట్ర అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో 32 కులాల సంచార జాతుల నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా వెంకటాచలపతి, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా అయ్యప్ప, మంజునాథ్, రాజప్ప ,సోమశేఖర్, కార్యదర్శులుగా రాజగోపాల్ ,రామప్ప తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటాచలపతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంచార జాతులకు 100 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తుంది. కుప్పం నియోజకవర్గ రెస్కో పరిధిలో సంచార జాతుల కులాలకు ఉచిత విద్యుత్ అందేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా నిరుపేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేసి నిర్మాణంలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నేత సుబ్రి, మురళి, మహేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం నియోజకవర్గంలో న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు



కుప్పం డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక) : కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ నిర్వహించుకోవాలని కుప్పం సిఐ మల్లేష్ యాదవ్ సూచించారు మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడపటం వీధుల్లో అసభ్యంగా ప్రవర్తించడం డీజేలు.ఏర్పాటు చేయడం మితిమీరిన శబ్దాలతో బైకులను నడిపితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు ప్రజలు ఇతరులకు ఇబ్బంది లేకుండా సంబరాలు చేసుకోవాలని అన్నారు.

# సోమల మండలంలో 30యాక్ట్ అమలు

## ఎస్ఐ. శివశంకర్

సోమల. డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక) : సోమల మండలం లో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు డిసెంబర్ 31వ తేదీ ల లో 30వ యాక్ట్ అమలులో ఉంటుందని సోమల ఎస్ ఐ శివశంకర్ తెలిపారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1 వ తేదీన యువత ప్రజలు సంబరాలు చేయడం నిషేధం అని తెలిపారు. మంగళవారం రాత్రి డిసెంబర్ 31 వ తేది న పది గంటలపైన ఎవరు రోడ్లపై అనుమతి లేనిదే తిరగరా దని తెలిపారు.రోడ్లపై పోలీసులు వాహనాలు తనిఖీ లను నిర్వహిస్తారని తెలిపారు. అలాగే మద్యం దుకాణం లు, రెస్టారెంట్లు నిర్ణీత సమయానికి మూసివేయాలని సూచించారు.అంతే కాకుండా బైక్ రేసులు, రాష్ డ్రైవింగ్, ద్విచక్ర వాహనాలు సైలెన్సర్ తీసివేసి అధిక శబ్దలతో వాహనాలు నడిపిన ప్రజా జీవనానికి భంగం వాటిల్లే ప్రమాదం ఉన్నందున వాటిని నిషేదించడమైనదని తెలిపారు. ఈ క్రమంలో మండలం లోని ప్రజలు పోలీసులు సూచనలు పాటించి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.

# అత్యాచార నిరోధక చట్టం-1989 అమలు పై సమావేశం

పాలసముద్రం నవంబర్ 30(ఆంధ్ర పత్రిక) : సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్ సి/ఎస్. టి అత్యాచార నిరోధక చట్టం-1989 అమలు పై జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ....ఈ సమీక్షా సమావేశం నకు ముఖ్య అతిథిగా విచ్చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాద రావు వీరితో పాటు అడిషనల్ ఎస్ పి రాజ శేఖర్ రాజు,డి ఎఫ్ ఓ భరణి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ,డి ఆర్ ఓ కె.మెహన్ కుమార్, కన్వీనర్ సాంఘీక సంక్షేమ శాఖ అధికారి డా.రాజ్య లక్ష్మి, డ్వామా పిడి రవి కుమార్, బిసి కార్పొరేషన్ ఈడి శ్రీదేవి,డి టి డబ్ల్యూ ఓ మూర్తి డి వి ఎం సి మూర్తి, చిత్తూరు,పలమనేరు ఆర్ డి ఓ లు శ్రీనివాసులు,భవానీ, డి ఎస్ పి లు,డి వి ఎం సి సభ్యులు,సంబంధిత అధికారులు,వివిధ ఎస్ సి ,ఎస్ టి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



### న్యూ ఇయర్ వేడుకలు కుటుంబ సభ్యులతో

# సంతోషంగా జరుపుకోవాలి

**31వ తేది రాత్రి బద్వేల్ అర్బన్ పోలీస్ సర్కిల్ పరిధిలో కఠిన ఆంక్షలు అమలు**

**బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్**



**బద్వేలు డిసెంబర్30 (ఆంధ్రపత్రిక):** రాబోవు నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు గురించి ప్రజలకు పోలీసు శాఖ తరపున ఆంక్షలు. ప్రస్తుతము సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకోవాలని బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ గారు తెలియచేసారు. రేపు అనగా 31.12.2024వ తేది రాత్రి 9.00 గంటల నుంచి బద్వేలు పట్టణంలో ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ఆంక్షలు అమలు.. 1)బహిరంగ ప్రదేశాల మద్యం సేవించడం, మద్యం తాగి మరియు సైలెన్సర్ తీసివేసి శబ్దాలు చేసుకొంటూ బైక్స్ నడిపితే కఠిన చర్యలు తప్పవు. 2)రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహానాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించబడును. కావున ఆత్యవస రమైతేనే బయటకు రావాలని మరియు మద్యం త్రాగి వాహనాలను నడపరాదని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్లు వేయడం జరుగుతుందని తెలపడమైనది. 3)అతివేగంగా, అజాగ్రత్తగా యితరులకు హాని కలిపించు విధముగా వాహనాలు నడిపిన యెడల వారిపై తగు చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చేయబడును. 4)తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును. 5)బహిరంగంగా ఈవెంట్స్ మరియు డీజేలకు అనుమతి లేదు. ఇండోర్ లో న్యూ ఇయర్ ఈవెంట్స జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి మరియు కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి. 6)వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గంటల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం) .7)మేగజైన్స్, హెూర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని ప్రకటనలు గాని వేడుకలకు సంభదించి చేయరాదు. వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు ఆనుమతించబడవు. 8)రోడ్లపై గుంపులుగా తిరగడము, కేకలు వేయడము, యితరులకు యిబ్బంది కలిగించే విధముగా న్యూసెన్స్ చేయడము నిషిద్ధము. 9)ముఖ్యమైన కూడలిల వద్ద మరియు రోడ్లపై కేక్ కటింగ్ చేయడము, బాణాసంచాను పేల్చడం నిషిద్ధము. 10)ఎవరైనా ఆడవారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యెడల, వారిపై నాన్ బైలబుల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోబడును. 11)షాపులు మరియు హెూటల్ యజమానులకు తెలియచేయడము ఏమనగా రేపు రాత్రి 10.00 గంటల లోపు వారి షాపులను 12)వైన్ షాపులు మరియు రెస్టారెంట్ లు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే వారిపై కఠిన చర్య లు తీసుకుం టామని హెచ్చరించడమైనది. 13) చట్టాన్ని మరియు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన సమస్య ముమ్మ రం చేయడము, ప్రత్యేక పోలీసు బృందా లను ఏర్పాటు చేయడము మొదలగు అన్నిరకాల ముందస్తు చర్యలను తీసుకుం టున్నామ ని,పై నిభందనలు పాటిస్తూ పోలీసులకు ప్రజలు సహకరించాలని బద్వేలు అర్బన్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజగోపాల్ గారు కోరుతూ ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### అంబేద్కర్‌ను కించపరిచిన అమిత్ షాను

## మంత్రివర్గం నుండి తొలగించాలి : సిపిఎం



**బద్వేలు డిసెంబర్30 (ఆంధ్రపత్రిక):** సిపిఎం పటం కమిటీ సభ్యులు ముడియం చిన్ని. డిమాండ్ పార్లమెంటులో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రిని తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యుడు ముడియం చిన్ని డిమాండ్ సోమవారం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా బద్వేల్ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ భారత రాజ్యాంగం శాస్త్రీయ హేతుబద్ధమైనదని అలాంటి రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసి పార్లమెంట్ సభ్యులైన అమిత్ షా రాజ్యాంగ విరుద్ధంగా మనువాదిగా అశాస్త్రమైన స్వర్గం పుణ్యం అనే భాషలు వాడడం రాజ్యాంగ విరుద్ధం చట్ట విరుద్ధమని గుర్తు చేశారు దేశ సామాజిక సాంస్కృతిక ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా భారత రాజ్యాంగంలో రాజకీయ ఆర్థిక సాంఘిక అంశాలు అన్నిటిని కలిపి చేర్చారని నిస్వార్ధ ప్రజా సేవకుడు దేశంలోనే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పూలనాడుతు మాట్లాడడం దేశ ప్రజలందరూ వ్యతిరేకించాల్సిన అంశం అన్నారు వాదాన్ని పెంచి పోషిస్తున్నారని ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారని దీన్ని దేశ ప్రజలు అంగీకరించారని తీవ్రంగా హెచ్చరించారు దేశంలో ఉన్న కమ్యూనిస్టులు అంబేద్కరిస్టులు రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్ళందరూ ఐక్యంగా పోరాటం చేసి భవిష్యత్తును అభివృద్ధి చేయడంలో కృషి చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్ షరీఫ్ మోక్షమ్మ అనంతమ్మ కైరున్ బి సుబ్బరాయుడు సిపిఎం నాయకులు ఎస్ కే ఆదిల్ గురుదేవి మస్తాన్ బి బాలమ్మ లక్ష్మీదేవి సుబ్బలమ్మ బాలస్వామి మస్తాన్ బాబయ్య ఓబయ్య తిరుమలేశు ఓబుల్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు

### పకృతి వ్యవసాయ సిబ్బంది

# సమీక్ష సమావేశం



**వేముల మండలం డిసెంబర్ 31 (ఆంధ్రపత్రిక):** వేముల మండలం సమాఖ్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించిన అడిషనల్%జూ% డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి వసంతకుమారి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేముల మండల వ్యాప్తంగా మహిళలకు ప్రకృతి వ్యవసాయం విస్తృతంగా అవగాహన కల్పించి అమలు చేయాలని సూచించారు. ఏ గ్రేడ్ మోడల్ డిపిఎం మోడల్ కూరగాయల సాగు ప్రోత్సహించాలన్నారు ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కషాయాల తయారీ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా చీని అరటి మిరప టమోటా మొదలైన పంటలకు రక్షణ కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ సంఘం మీటింగ్ లలో మహిళలకు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహనా కల్పించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు చేసుకునే వారికీ రుణ సదుపాయం కల్పిస్తామని మహిళా రైతులను రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని డ్వాక్రా సంఘాల మాదిరిగానే యఫ్ పిఓ గ్రూపులకు రుణాలు మంజూరు చేస్తారని ఆసక్తి ఉన్న రైతులని గ్రూపులుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ డివిజనల్ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ యూనిట్ ఇన్చార్జిలు మోడల్ మేకర్ ప్రకృతి వ్యవసాయ ఐ సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు

# యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయం

**-డైరీ ఆవిష్కరణలో డీఈవో యు.మీనాక్షి**

**ఉపాధ్యాయ లోకానికి యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయమన్న జిల్లా విద్యాశాఖ అధికారి యు. మీనాక్షి**



**కడప బ్యూరో డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** సోమవారం సాయంత్రం కడపలోని సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను జిల్లా విద్యాశాఖ అధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి సేవలు అందించడంలో యూటీఎఫ్ అగ్ర భాగాన ఉండటం అభినందనీయమన్నారు. యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలుపంచుకుంటున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో విపత్తులు సంభవించిన పలు సందర్భాల్లోనూ, కరోనా సమయంలోనూ యుటిఎఫ్ ప్రజలకు అండగా నిలవటం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తున్నదన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోడల్ పేపర్లను రూపొందించి ఇటు విద్యార్థులకు, అటు ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. ప్రతి ఏడాది యుటిఎఫ్ చే రూపొందించబడే డైరీలు, క్యాలెండర్లు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలోనే 50 వసంతాలను పూర్తిచేసుకుని స్వర్ణోత్సవ మహాసభలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయులకు నాణ్యమైన సేవలందించేందుకు యుటిఎఫ్ పాటుపడాలని ఆమె కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్,పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాలకు యుటిఎఫ్ దిక్సూచి లాంటిదని పేర్కొన్నారు. 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఉపాధ్యాయ లోకానికి ఎన్నో హక్కులను, సౌకర్యాలను సాధించి పెట్టిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా అవిరామంగా చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రతి ఏడాది యుటిఎఫ్ చే తయారయ్యే డైరీలు, క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లు, ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు వీటిని చక్కగా వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణా రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, శ్రీకాంత్, సురేష్ కుమార్, వీరనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# వాహనాలు తనిఖీ



**కొండాపురం, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** కొండాపురం మండలం సుగుమంచిపల్లె పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. సీటు బెల్టు పెట్టుకొని వాహనదారులకు, లైసెన్స్, ఆర్ సి లేని స్కూటర్లకు జరిమానా విధించినట్లు తాళ్ల ప్రొద్దుటూరు ఎస్సై హృషికేశవరెడ్డి తెలిపారు

# సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు



**బద్వేలు డిసెంబర్30 (ఆంధ్రపత్రిక):** గత వైసీపీ ప్రభుత్వంలో కీలక స్థానాల్లో తన సామాజిక వర్గాన్నె నియమించుకున్న జగన్ రెడ్డి..బడుగు బలహీన వర్గాల పట్ల తనకున్న నిబద్ధతను సీఎం చంద్రబాబునాయుడు మరోసారి చాటుకున్నారని ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొలవలి వేణుగోపాల్ పేర్కొన్నారు సోమవారం ఉదయం నెల్లూరు రోడ్డులోని తన కార్యాలయంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలకు చెందిన అధికారి విజయానంద్ ను ఎంపిక చేయడం హర్షనియమని అన్నారు బీసీలు,ఎస్సీల అభివృద్ధికి టిడిపి అండగా ఉంటుందని మరోసారి రుజువైందని ఆయన గుర్తు చేశారు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో శాసనసభ స్పీకర్,ఏపీ తేదేపా అధ్యక్షుడు,డీజీపీ,టీటీడీ ఈవోలు గా బీసీలనే సీఎం చంద్రబాబునాయుడు నియమించారని ఆయన గుర్తు చేశారు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ తో సహా అన్ని కీలక స్థానాల్లో తన సామాజిక వర్గాన్నె జగన్ రెడ్డి నియమించుకున్నారని ఆయన విమర్శించారు సమావేశంలో బద్వేలు నాయిబ్రాహ్మణ సేవాసంఘం నాయకులు వడ్డమాను గురుబ్రహ్మం,బద్వేలు బాబు,కొలవలి ప్రసాదు,మాడపూరు వెంకటసుబ్బయ్య లు పాల్గొన్నారు

### బ్యాంకు అధికారులతో మాట్లాడి

# న్యాయం జరిగేలా చూస్తాం

**ఆర్డీవో చెన్నయ్య**



**పులివెందుల డిసెంబర్ 31 (ఆంధ్ర పత్రిక) :** పులివెందుల పట్టణంలోని స్థానిక పుల్లారెడ్డి హాస్పిటల్ సమీపంలో ఉన్న షేక్ బషీరున్ బీ అనే మహిళ తన తండ్రి రాసిచ్చిన ఇంటిని తన కాకుండా చేస్తున్నారంటూ ఇంటి పై తనకు తెలియకుండా తోడబుట్టిన వారు రుణం తెచ్చుకున్నారని ఆవేదన చేస్తూ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు నడిరోడ్డుపై కూర్చుని తనకు న్యాయం చేయాలంటూ నిరసన చేపట్టడంతో పట్టణ ఎస్ఐ నారాయణ అక్కడకు చేరుకొని రాత్రి వేళల్లో రోడ్డుపై ఒంటరిగా మహిళ కూర్చోవడం మంచిది కాదని సమస్యపై రేపు సంబంధిత అధికారుల తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని సర్దిచెప్పి పంపడం జరిగింది. ఈ విషయమై సోమవారం ఉదయం ఇంచార్జ్ ఆర్డీవో చెన్నయ్య, తాహసిల్దార్ నజీర్ అహ్మద్, అర్బన్ సీఐ నరసింహులు ఆమె ఇంటికి చేరుకొని సంబంధిత పత్రాలను తనిఖీ చేసి బ్యాంకు అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

### డిగ్రీ చేసిన విద్యార్థులకు పీజీ ,బీఈడీ

# కోర్సులలో అవకాశం కల్పించాలి



**కడప ప్రతినిధి డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** యోగి వేమన యూనివర్సిటీ పరిధిలోని నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన విద్యార్థులకు పీజీ బిఈడి విద్యార్థులకు అవకాశం కల్పించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు రెవల్యూషనరీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ లు డిమాండ్ చేశారు సోమవారం యోగివేమన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కృష్ణారెడ్డిని కలిసి వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా యు జీ సి నిబంధన మేరకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ హేమచంద్రారెడ్డి ఆంధ్రప్ర దేశ్లోని అన్ని యూనివర్సిటీలలోని ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఫోర్ ఇయర్స్ డిగ్రీ అమలు చేయా లని ఆదేశాలు ఇచ్చారనీ ,ఫోర్ ఇయర్స్ డిగ్రీ పూర్తి చేసిన విద్యా ర్థులు 5వ సంవత్సరంలో విద్యార్థు లకు ఇష్టమైన పీజీ లేదా బీఈడీ కోర్సులలో వారి నైపుణ్యాన్ని బట్టి ఐదో సంవత్సరం పూర్తి అయినట్లు సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారనీ ,అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలతో పాటు వై వి యు యూనివర్సిటీ పరిధిలోని కొన్ని డిగ్రీ కళాశాలలో దాదాపు 200 మంది పైగా విద్యార్థులు ఫోర్ ఇయర్స్ డిగ్రీ పూర్తి చేసుకున్నారని తెలిపారు లేనిపక్షంలో యూని వర్సిటీ దగ్గర పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని ఆందో ళనచేస్తామనితెలిపారు వినతి పత్రం ఇచ్చిన వారిలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత

# వ్యాఖ్యలను చేస్తే సహించేది లేదు

**ప్రజల హక్కులు కాపాడేది రాజ్యాంగమే**

**జి.ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**




**కడప జిల్లా డిసెంబర్30 (ఆంధ్రపత్రిక):** భారత రాజ్యాంగ నిర్మాత మానవ హక్కుల, రాజకీయ హక్కుల ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను తక్కువ చేసి మాట్లాడితే సహించేది లేదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య హెచ్చరించారు. పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ ను తక్కువ చేసి మాట్లాడటాన్ని నిరసిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు లౌకిక ప్రజాసామిక సంస్థలు వ్యక్తులు శక్తులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు అందులో భాగంగా కడప నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం భిన్న సంస్కృతల కలయికతో ఉందని అనేక భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు ,ఆచార వ్యవహారాలు ఉన్నాయని అటువంటి వైవిధ్యం కలిగిన దేశానికి ఒక రాజ్యాంగం రచించి అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. అటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అమిత్ షా తక్కువ చేసి మాట్లాడటం ప్రజలు క్షమించరన్నారు అమిత్ షా నను మంత్రి మండల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో మానవ హక్కులు, మహిళలకు హక్కులు లేకపోతే ఈరోజు హిందూమతంలో ఉన్న 85 శాతం మంది ప్రజలు అణిచివేతకు, వివక్షకు,హక్కులకు దూరంగా ఉండేవారన్నారు దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సమాన హక్కులు,సమాన అవకాశాలు కల్పించేందుకు భారత రాజ్యాంగాన్ని రచించారు కాబట్టే దేశ ప్రజలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని మేలును మర్చిపోకుండా అంబేద్కర్ ను గుర్తు చేసుకుంటున్నారన్నారు భారతీయ జనతా పార్టీ హిందుత్వం ముసుగులో దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలు ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు ఆదానీ అంబానీలకు ఇతర కార్పొరేటు సంస్థలకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు కంద్ర మంత్రి అమిత్ షా మంత్రి మండల నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఆందోళనలో తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి

**అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి డిసెంబర్ 30 ( ఆంధ్రపత్రిక):** జిల్లాలో పెండింగ్ లోవున్న అన్ని రకాల నిర్మాణ పనులనుఈ ఆర్థిక సవత్సరంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో డిఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృ ద్ధి నిర్మాణ పనుల పురోగతిపై.. ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికా రులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లా మినరల్ ఫండ్ ద్వారా నిర్మిస్తున్న వివిధ రకాల పెండింగ్ పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేయా లన్నారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో చేపట్టిన అన్ని రకాల నిర్మణాలను నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల సమన్వయ సహకారంతో ఆయానియోజ కవర్గాల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. అలాగే.. ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఎంపికైన మండలాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అంతేకాకుండా ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే.. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రపోసల్స్ ను అందజే యాలన్నారు. ఈ కార్యక్రమంలో.. సీపీవో హాజరతయ్య, పంచా యతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎంఐపి, ఏపీఎస్ఆర్ఐసి, ఆం ఎస్ఎస్ఏ, హౌసింగ్, డబ్ల్యుఆర్డీ, ఇరిగేషన్ తదితర శాఖల ఎస్ఈ లు, డిఈలు, ఈఈలు తదితర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# డ్రిప్ ఇరిగేషన్ ప్రగతిపై సమీక్ష

**సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజు**



**బద్వేలు అర్బన్ డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** సోమవారం బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేలు గోపవరం సిద్ధవటం మరియు అట్లూర్ మండల వ్యవసాయ అధికారులు,రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు మరియు సమగ్ర నాణ్యత పరీక్ష కేంద్రంకు సంబంధించిన సిబ్బందితో సబ్ డివిజన్ స్థాయి సమీక్ష మరియు శిక్షణ కార్యక్రమం బద్వేలు వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా బద్వేలు వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజ మాట్లాడుతు 31.తేదీ పంటల బీమాకు చివరి తేదీ.కావున రైతు సోదరులను అప్రమత్తం చేసి ఆసక్తి కలిగిన నాన్ లోనీ రైతులకు పంటల బీమా నిమిత్తం ప్రీమియం చెల్లించే విధంగా ప్రోత్సహించాలి. విస్తృత ప్రచారం చేయడం మంచిది.అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్ష నిర్వహి%శీ%చడం జరిగింది.పలు రకాల పంటల మోడల్స్, సంవత్సరము పొడవునా పంటల సాగు, పెరటి తోటల పెంపకం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. రబీ లో గ్యాప్ పొలం బడి, జాతీయ ఆహార భద్రత మిషన్ పై అవగాహణ కల్పించడం జరిగింది.పంట కోత ప్రయోగాల నిర్వహణ, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం,సోయిల్ హెల్త్ కార్డు,పాడి పంటలు మాస పత్రికలు సిబ్బందికి పంపిణీ చేయడం జరిగింది.ప్రతి రోజూ క్షేత్ర స్థాయి సిబ్బంది బయోమెట్రిక్,పిఎం ఏ ఆప్ అటెండెన్స్ విధిగా నమోదు చేసుకోవాలి,వీటి ఆధారంగానే జీతాలు చెల్లింపు ఉంటుంది అని తెలిపారు.వివిధ రకాల రిజిస్టరులను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చి సక్రమ నిర్వహణ చేయాలని సూచించడం జరిగింది.ప్రతి రైతు సాగు చేసిన వివిధ రకాల పంటలను ఈ పంట కింద నమోదు చేసి రైతుల ఈకెవైసి ప్రక్రియ పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు.పీఎం కిసాన్ అనర్హుల జాబితాను పునః పరిశీలించి తుది నివేదికను 31.తేది లోపు మండల వ్యవసాయ అధికారులు సమర్పించాలని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కూడా పాల్గొన్నారని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు తెలిపారు.

# మహిళలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్

(మొదటిపేజీ తరువాయి)

వడివడిగా అడుగులు వేస్తోంది. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరుపుతున్నారు. సోమవారం నిర్వహించిన సమా వేశంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి, డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీఎండీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అంశంపై తీసుకుంటున్న చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ విధానం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర నివేదికను వీలైనంత త్వరగా అందజేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

# జనంలోకి జగన్..?

(మొదటిపేజీ తరువాయి)

అంతత్వరగా సిఎం అయిపోతానని కలలు కంటున్నారు. అందుకే విద్యుత్ ఉద్యమంతో అడుగులు వేశారు. ఈ ప్రభుత్వంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నారని విమర్శలకు పదును పెట్టారు. జమిలి ఎన్నికలు వస్తే కూటమి ప్రభుత్వం కూలి పోవడం ఖాయమని పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి కేవలం ఆరు నెలలు మాత్రమే అయ్యింది. ఈ క్రమంలో వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికల యుద్ధంలో ఘోర పరాజయం తర్వాత మరో యుద్ధానికి సిద్ధం కావాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మళ్లీ శాసనసభ ఎన్నికలకు నాలుగున్నరేళ్ల సమయం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సైతం దాదాపు మరో ఏడాది సమయం ఉంది. ప్రస్తుతం ఎన్నికల సమయం కాకపోయినా ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వైసిపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జగన్ అడుగులు వేస్తున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి చేసుకున్న క్రమంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు చర్చ జరుగుతున్న వేళ వైసీపీ నేతలు మాత్రం ప్రభుత్వంపై విమర్శలతో ముందుకు సాగుతున్నారు. ఓ వైపు విద్యుత్ రంగం దివాళా, బియ్యం కుంభకోణం వంటివన్నీ బయటపడుతున్నాయి. ఆనాటి మంత్రుల అవినీతి తన్నుకు వస్తోంది. ఈ క్రమంలో వైపిసి సీనియర్లు ఒక్కొక్కరు వైసిపికి గుడ్‌బై చెబుతున్నారు. వలసలను నివారించడంలో జగన్ విఫలమ య్యారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు.. వారిని చురుకుగా ఉంచేసేదుకు జగన్ తన వంతు ప్రయత్నాలు ప్రారంభించారు.

# రైతులతో చర్చలకు కేంద్రం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమిందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

# అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. కొన్ని రోజుల కిందట సంభాల్‌లో మొఘల్ కాలం నాటి మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు జరిగాయి. ఈ ఘర్షణలో పలువురు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ సంఘటన తర్వాత సంభాల్‌లో పలు చోట్ల తవ్వకాలతోపాటు ఇళ్ల కూల్చివేతలు కొనసా గుతు న్నాయి. కాగా, అఖిలేష్ యాదవ్ సోమవారం దీని గురించి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం తన వైఫల్యాలు కప్పిపుచ్చుడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టిని మర ల్చడానికి పలు ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతోందని ఆయన విమర్శించారు. అమాయకుల ఇళ్లను బుల్డోజర్లతో అక్రమంగా కూల్చివేస్తున్నారని ఆరోపించారు. 'సీఎం అధికార నివాసం కింద కూడా శివుడి రూపాన్ని సూచించే స్థూపాకార శివలింగం ఉందని మేం భావిస్తున్నాం. అక్కడ కూడా తవ్వకాలు జరుపాలి' అని అన్నారు. మరోవైపు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలను బీజేపీ ఖం డించింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శివలింగం గురించి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శించారు.

# ఏపిలో భారీగా పెరిగిన లిక్కర్ ఆదాయం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న ప్రభుత్వ మద్యం షాపులకు గుడ్‌బై చెప్పి ప్రైవేట్ వైన్ షాపులకు అనుమతి ఇచ్చిన విషయం విదితమే.. టెండర్లకు ఆహ్వానించి.. ఆ తర్వాత లిక్కర్ షాపులకు కేటాయించగా.. ఈ ఏడాది అక్టోబర్ 16వ తేదీ నుంచి ప్రైవేట్ లిక్కర్ షాపులు అందుబాటులోకి వచ్చాయి.. అయితే, అక్టోబర్ 16వ తేదీ నుంచి నిన్నటి వరకు అంటే డిసెంబర్ 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 6,312 కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్టు ఏపీ ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.. ఈ 75 రోజుల కాలంలో 26,78,547 కేసులు బీర్ల అమ్మకాలు సాగగా.. 83,74,116 కేసుల మద్యం అమ్మినట్టు చెబుతున్నారు. బార్లు, వైన్ షాపులకు కలిపి ఈ అమ్మకాలు జరిగినట్టు ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.. ఇక, డిసెంబర్ 31, జనవరి 1కి సంబంధించి వచ్చిన ఇండెంట్ బట్టి ఈ రోజుకి ఆరోజు సరుకు పంపుతున్నట్టు ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు.. మరోవైపు.. డిసెంబర్ 30, 31 తేదీలతో పాటు.. 2025 జనవరి 1వ తేదీనా మద్యం అమ్మకాలు మరింత భారీగా సాగుతాయనే అంచనాలు వేస్తున్నారు..

# ఏపికి రావాల్సిన బకాయిలను వసూల్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షతన ఏపీ సచివాలయంలో సోమవారం సమీక్ష సమావేశం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి హోంమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. పోలీస్, అగ్నిమాపక సేవలు, జైళ్లు, విపత్తునిర్వహణ, జిల్లా సైనిక సంక్షేమా నికి సంబంధించిన కేంద్ర పథకాల నిధులు రాబట్టడంపైనా మాట్లాడారు. కేంద్ర హోం శాఖకు చెందిన పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా ఎంపీ కేశినేని శివనాథ్ ఉన్నారు. పోలీస్, ఫైర్ సర్వీస్, జైళ్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్, జిల్లా సైనిక్ వెల్ఫేర్‌కి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చించారు. ఈ సమీక్షకు హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి , ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ ఫైర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడియర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌లు, జైళ్ల అభివృద్ధి ఇంకా జరగాల్సి ఉందని..అలాగే రాష్ట్రానికి గ్రేహౌండ్స్, అప్పా సంస్థలు రావాల్సి ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం నుంచి 118 సంస్థలు రావాల్సి ఉందని... ఈ అంశాలపై దృష్టి పెటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న నిధులు, రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన కేంద్ర సంస్థలను తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను హోం మంత్రి అనిత రాష్ట్ర పోలీసు అధికారులతో కలుస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

**హైదరాబాద్,డిసెంబరు 30 (ఆంధ్రపత్రిక):** తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెటుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. ప్రొఫైల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది.

# గేమ్ ఛేంజర్ కానున్న బనకచర్ల

(మొదటిపేజీ తరువాయి)

కూడా పూర్తవుతుంది. రాష్ట్రంలో అదనపు ఆయకట్టు అందుబాటులోకి వస్తుంది. గోదావరి - బనకచర్ల పూర్తయితే తెలుగుతల్లికి జలహారతి ఇచ్చినట్లే. తెలుగు రాష్ట్రాల్లో 90శాతం ప్రాజెక్టులు తెదేపా హయాంలో చేపట్టినవేనని చంద్రబాబు తెలిపారు. దాదాపు అన్ని ప్రాజెక్టులు తెదేపా అధికారంలో ఉన్నప్పుడే చేపట్టామన్నారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో తెలుగు గంగ ప్రాజెక్టుపై ఒప్పందం జరిగిందని గుర్తు చేశారు. అప్పట్లో శ్రీశైలం నుంచి కెనాల్ ద్వారా తెలుగుగంగకు నీళ్లు ఇవ్వడానికి ఎన్టీఆర్ సిద్ధమని చెప్పారన్నారు. అలా రాయలసీమకు తెలుగుగంగ నీళ్లు తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు.'వెలిగొండ, తోటపల్లి ప్రాజెక్టులు నేనే ప్రారంభించాను. ఉత్తరాంధ్ర జిల్లాల్లో నీటి కొరత, వర్ష పాతం ఎక్కువ. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కరవు వల్ల సాగు దెబ్బతింటోంది. నీళ్లు ఇవ్వగలిగితే రాయలసీమను రత్నాలసీమగా చేయవచ్చు. గతంలో అనంతపురంలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉండేది. ఉద్యాన పంటలతో ఆ జిల్లాలో తలసరి ఆదాయం 4-5 శాతానికి చేరింది. పట్టిసీమ చేపట్టిన తర్వాత సరైన సమయానికి పంటలు చేతికి అందే పరిస్థితి వచ్చింది. కృష్ణాలో నీళు తగ్గాయి. గోదావరిలో నీటి ప్రవాహం ఉంది. కృష్ణా నది నుంచి 2,989 టీఎంసీల వరద ప్రవాహం సముద్రంలోకి వెళ్తోంది. నదుల అనుసంధానంతో కరవు, వరద పరిస్థితులు ఎదుర్కోవచ్చు. కృష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉంది. గోదావరి నుంచి కృష్ణాకు కనీసం 200 టీఎంసీలు తీసుకురావాలన్నారు. ఈ ఏడాది 4,114 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలోకి వెళ్లాయి.



రాష్ట్రంలో రిజర్వాయర్ల సామర్థ్యం 983 టీఎంసీలకు చేరింది. ప్రస్తుతం రిజర్వాయర్లలో 729 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. జనవరి 1 నాటికి రిజర్వాయర్లలో 74 శాతం నీళ్లు ఉండటం రికార్డు. ఖరీఫ్ పంటలకు ముందస్తుగా నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. వరదలు, తుపానుల కంటే ముందుగా పంట చేతికి వచ్చే వీలుంది' అని చంద్రబాబు తెలిపారు.మూడు దశల్లో బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళికలు చేపట్టాం. పోలవరం నుంచి కృష్ణా నదికి నీరు మళ్లించడం మొదటి దశ. రెండో దశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి నీళ్లు తరలిస్తాం. మూడోదశలో బొల్లాపల్లి నుంచి బనకచర్లకు నీటిని మళ్లిస్తాం. రాయలసీమకు బనకచర్ల గేట్‌వే కానుంది. ఈ ప్రాజెక్టుతో సీమ జిల్లాలతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు లబ్ది చేకూరుతుంది. రూ.80 వేల కోట్లతో ప్రాజెక్టును పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో ఆదాయం వస్తుంది. డబ్బుంటే 3 ఏళ్లలో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేయొచ్చు. ఇది దేశంలోనే అతి పెద్ద సాగునీటి మౌలిక వసతి అవుతుంది. ప్రధాని మోదీకి ఈ ప్రాజెక్టు నివేదిక పంపిస్తున్నాం. ప్రాజెక్టుపై ఇప్పటికే కేంద్ర ఆర్థికమంత్రితో మాట్లాడాం. కేంద్రమే ఈ ప్రాజెక్టు వ్యయాన్ని భరించలేదు. హైబ్రిడ్ మోడల్‌లో నిధుల సమీకరణకు ఆలోచిస్తున్నామని అన్నారు. గోదావరి-బనకచర్లతో 80 లక్షల మందికి తాగునీరు అందుతుంది. 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు వస్తుంది. ఈ ప్రాజెక్టు నిర్మించేందుకు 48వేల ఎకరాల భూసేకరణ అవసరం. ఇది చరిత్రను తిరగరాయబోయే ప్రాజెక్టు. చాలా సీరియస్‌గా తీసుకున్నాం. గోదావరి- బనకచర్లతో భావితరాలకు నీటి సమస్య ఉండదు. ఈ ప్రాజెక్టుపై ప్రజల్లో కూడా చర్చ జరగాలి. ప్రైవేటు సంస్థలు చేపడితే ప్రభుత్వం చెల్లింపులు చేసే విధానాన్ని రాజస్థాన్‌లో అమలు చేశారు. రోడ్ల మాదిరిగా ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ ప్రైవేటు సంస్థలు చేపట్టాలి. వయబిలిటి గ్యాప్ ఫండ్ వరకు ప్రభుత్వం ఇస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ పూర్తి చేసి 2-3 నెలల్లో టెండర్లు పిలుస్తాం అన్నారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ వైపు ప్రయాణిస్తోంది. మనమూ ఆ దిశగా ప్రయాణం చేయాల్సి ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికు క్రెడిబులిటీ లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు.

# కాలువలోకి మురుగునీరు వదలకుండా చర్యలు తీసుకోండి

**మంగళగిరి,డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** మంగళగిరి ఎంటీఎంసీ కార్యాలయంలో నగరపాలక సంస్థ కమిషనర్ అలిమ్ భాషాను సోమవారం స్థానిక బీజేపీ నాయకులు కలసి వడ్డేశ్వరం బకింగ్ హామ్ కాలువలోకి మురుగునీరు వదలకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసి కోరారు. బకింగ్ హామ్ కాలువలోకి వడ్డేశ్వరం కే ఎల్ యూనివర్సిటీ, సమీపంలోని అపార్ట్మెంట్లు, ఆంధ్ర రత్న పంపు పంపింగ్ స్కీం వద్ద ఉన్న నివాస గృహాలకు సంబంధించిన వారు మోటార్ల ద్వారా మురుగునీటిని కాలువలోకి వదులుతున్నారన్నారు. మురుగు నీటిని వదలడం వల్ల రైతులు పంటలకు ఉపయోగించే నీరు కలుషితం అవడంతోపాటు ప్రజలు, పశువులు కూడా అనారోగ్యాలకు గురవుతాయని వారు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ, మంగళగిరి రూరల్ అధ్యక్షులు



మారెళ్ళ సాంబశివరావు, బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శివ రాకేష్ జీ, తాడేపల్లి మండల నాయకులు మేకల లక్ష్మణ్ కమిషనర్ కు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

# మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

**మహాకుంభ్‌నగర్, డిసెంబర్ 30 :** జనవరి 13వ తేదీ నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా జరగనున్నది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గంగా, యమునా, సరస్వతీ నదీ సంగమ ప్రదేశంలో జరిగే మహాకుంభ్‌కు లక్షల సంఖ్యలో జనం హాజరుకానున్నారు. పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు భారీ ఏర్పాట్లు చేశారు. రోడ్లు వెడల్పు చేసి, ఘాట్లను సమం చేసి, నది వద్ద టెంట్లు ఏర్పాటు చేసే అంశంలో కార్మికులు ఓ సైన్యంలా పనిచేస్తున్నారు. ప్రధాని మోదీ మన్‌కీ బాత్ ప్రోగ్రామ్‌లో దీనిపై మాట్లాడారు. ఐకమత్యానికి మహాకుంభ్ అని మోదీ ఆ ఈవెంట్‌ను వర్ణించారు. మహాకుంభ్ నుంచి తిరిగి వెళ్తూ.. ద్వేష, విభజన భావాన్ని వీడాలని సందేశం ఇచ్చారు. మహాకుంభ్ కా సందేశ్.. ఏక్ హెూ పూరా దేశ్ అని మోదీ అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభ్.. వచ్చే ఏడాది జనవరి 13వ తేదీన పౌశ పున్నమి రోజున ప్రారంభంకానున్నది. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో మహాకుంభ్ ముగుస్తుంది. ఆ పవిత్ర సమయంలో నదీ స్నానం చేసేందుకు దేశం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ప్రయాగ సంగమం వద్దకు చేరుకుంటారు. ఈ ఏడాది మహాకుంభ్ సమయంలో సుమారు 40 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేస్తున్నారు. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. సుమారు లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. సులభ స్నానాల కోసం తొమ్మిది పేమెంట్ ఘాట్లు, ఏడు రివర్‌ఫ్రెంట్ రోడ్డు, 12 కిలోమీటర్ల తాత్కాలిక ఘాట్లను నిర్మిస్తున్నారు. ఏడు బస్టాండ్లను నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వాంగసుందరంగా తీర్చేందుకు స్ట్రీట్ పెయింటింగ్స్ చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి ప్రయాగ్‌రాజ్‌లో నదీ పరివాహక ప్రాంతం తగ్గిపోయింది.

# ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు

(మొదటిపేజీ తరువాయి)

రాత్రి శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ సీ-60 రాకెట్ రెండు ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లనుంది. అయితే స్పాడెక్స్ ప్రయోగ సమయంలో స్వల్ప మార్పులు చేశారు ఇస్రో శాస్త్రవేత్తలు. ముందుగా రాత్రి 9:58 గంటలకు పీఎస్ఎల్వీ (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) సీ-60 రాకెట్ ద్వారా ఎస్‌డీఎక్స్-01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్-02 (టార్గెట్) ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్యంగా ఈ సమయంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. 9:58కి బదులుగా 10:15కు ఈ ప్రయోగం చేపటనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ రాకెట్ ద్వారా 400 కిలోల బరువుతో రూపొందించిన స్పాడెక్స్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జంట ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నది. భవిష్యత్తులో భారత్ చేపట్టే ఉపగ్రహ ప్రయోగాలు, చంద్రునిపై జరిపే పరిశోధనలతోపాటు రోదసిలో భారత అంతరిక్ష కేంద్రం అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ ప్రయోగం ఖగోళ పరిశోధనల్లో ఇస్రో సాధించిన గణనీయ పురో గతికి సూచికగా నిలువనున్నది. విజయంతో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలకాలని భావిస్తున్న ఇస్రో ఈ చారిత్రక ఘట్టా న్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. మరోవైపు ఈ నెల 5న ఇస్రో విజయవంతంగా ప్రోబా-3 మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయవంతమైన ప్రయోగం తర్వాత ఈ ఏడాది ఇస్రో చేపట్టబోయే చివరి ప్రయోగం ఇదే.

# విద్యార్థులపై లాఠీఛార్జి అమానుషం

(మొదటిపేజీ తరువాయి)

గాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. బిహార్‌లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిచిపోయిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహించలేక వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. 'బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది' అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇది నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణ అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందని అన్నారు. విద్యార్థిగా ఎన్నో ఉద్యమాలు చేసి.. సీఎం స్థాయికి ఎదిగిన నీతీశ్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. విద్యార్థులతో అధికారులు చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల్లో అవకతవకల విషయంలో ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ విద్యార్థులకు పూర్తి మద్దతును ప్రకటించారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో కిశోర్‌తోపాటు పలువురు విద్యార్థులపైనా పోలీసులు కేసులు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు..!

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకునే వారు పశ్చిమ బైపాస్ పైకి వెళ్లవద్దని స్పష్టం చేశారు. నగరంలోని బెంజ్ సర్కిల్ రెండు ఫ్లై ఓవర్లు, పీసీఆర్ వద్ద ఉన్న ఫ్లై ఓవర్, కనకదుర్గ ఫ్లై ఓవర్‌ను పూర్తిగా మూసివేయనున్నట్లు ప్రకటనలో తెలిపారు. అలాగే ఎంజీ రోడ్డు. ఏలూరు రోడ్డు, బీఆర్జీఎస్ రహదారులను మూసివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఉత్తర్వుల్లో పేర్కొన్న వివరాల మేరకు... రహదారులపై అర్ధరాత్రి వేడుకల నిర్వహణపై నిషేధం విధించారు. రాత్రి 11 గంటల తర్వాత వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించ కూడదు. మద్యం తాగి వాహనాలు నడపకూడదు. గుంపులుగా రహదారులపైకి చేరి కేక్స్ కట్ చేయడం నిషేధం. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా ఉంటాయి. ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలు చేసుకుంటూ ప్రమాదకర విన్యాసాలు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి. హెల్మెట్ లేకుంటే ప్రకాశం బ్యారేజీపైకి నో ఎంట్రీ. హెల్మెట్ లేకుండా వాహనదారులను ప్రకాశం బ్యారేజీ పైకి అనుమతించబోమని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ నిబంధన సోమవారం నుంచి అమలు చేస్తున్నట్టు ప్రకటించారు. హెల్మెట్ లేక అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

# దేశం శోకసంద్రంలో ఉంటే రాహుల్ ఎక్కడ

## - న్యూ ఇయర్ వేడుకల కోసం వియత్నాం వెళ్లారు..

## - బిజెపి నేత ఎక్స్ వేదికగా విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 30 :** మన్మోహన్ సింగ్ మరణానంతరం పలు అంశాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య వివాదం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై బీజేపీ విరుచుకుపడింది. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఒకవైపు దేశం మొత్తం సంతాపం వ్యక్తం చేస్తోందని బీజేపీ పేర్కొంది. మరోవైపు రాహుల్ గాంధీ నూతన సంవత్సర వేడుకల కోసం వియత్నాం వెళ్లారని ఆరోపించింది. మన్మోహన్ సింగ్ చితాభస్మ నిమజ్జనానికి కాంగ్రెస్, గాంధీ కుటుంబానికి చెందిన వారు ఎవరూ హాజరు కాలేదని బీజేపీ విమర్శించింది. బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా రాహుల్ గాంధీని విమర్శిస్తూ.. ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో యావత్ దేశం శోకసంద్రంలో మునిగిపోయింది. మరోవైపు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వియత్నాం వెళ్లారు. మాజీ ప్రధాని మరణంపై రాహుల్ గాంధీ రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ ప్రయోజనాల కోసం ఆయన మరణాన్ని కూడా ఉపయోగించుకున్నారు. గాంధీ కుటుంబం, కాంగ్రెస్ సిక్కులను ద్వేషిస్తున్నాయి. ఇందిరా గాంధీ దర్బార్ సాహిబ్‌ను అవమానించిన తీరును మర్చిపోవద్దు' అని రాసుకొచ్చారు. మరోవైపు బీజేపీ ఆరోపణలపై కాంగ్రెస్ కూడా స్పందించింది. రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా విదేశీ పర్యటనకు వెళ్లారని, దీని వల్ల ఎవరికీ ఇబ్బంది లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇది వారి వ్యక్తిగత అంశమని పార్టీ పేర్కొంది. ఈ పార్టీ విభజన రాజకీయాలను ఎప్పుడు విడనాడనుందని కాంగ్రెస్ ఎంపీ ఠాగూర్ పేర్కొన్నారు.

# పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడుని, కిందిస్థాయి నుంచి ఎదిగారని కితాబునిచ్చారు. వైకాపా విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్‌షోలకు అవకాశమిచ్చారు. టికెట్ ధర పెంపునకూ వెసులుబాటు కల్పించారు. ఆయన సహకారంతోనే సినిమాల కలెక్షన్లు పెరిగాయి. 'సలార్', 'పుష్ప2'వంటి సినిమాలకు భారీ వసూళ్లు వచ్చాయి. 'పుష్ప2' సినిమాకు సీఎం రేవంత్ పూర్తిగా సహకరించారు. టికెట్ రేట్ల పెంపునకు అవకాశం ఇవ్వడం కూడా చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడమే అవుతుందని అన్నారు. అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. చట్టం అందరికీ సమానం. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. భద్రత గురించే వారు ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ కూడా అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. పోనీ, సీట్లో ఆయన కూర్చొన్నాక అయినా, చెప్పి తీసుకెళ్లాల్సిందని అన్నారు. అల్లు అర్జున్ తరఫున ఎవరో ఒకరు బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారు. మేమంతా అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. తమ ప్రమేయం లేకుండా తప్పు జరిగి పోయిందని విచారం వ్యక్తం చేయాల్సింది. ఈ విషయంలో ఎక్కడో మానవతా దృక్పథం లోపించింది. అందరూ రేవతి ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చి ఉండాల్సింది. పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. తన వల్లే ఒకరు చనిపోయారనే వేదన అర్జున్‌లో ఉంది' 'సినిమా అంటే టీమ్.. అందరి భాగస్వామ్యం. అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చడం కూడా కరెక్ట్‌కాదు. తొక్కిసలాట ఘటన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి స్పందించారు.

**గేమ్ చేంజర్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్ పవన్ కళ్యాణ్**

గేమ్ చేంజర్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్కు చీఫ్ గెస్టాగా రావాల్సిందిగా ఆహ్వానించడానికి ఇవాళ ఆ చిత్ర నిర్మాత దిల్ రాజు పవన్‌ను కలిశారు. మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంలో పవన్ కళ్యాణ్, దిల్ రాజు భేటీ జరిగింది. దాదాపు గంటన్నర పాటు జరిగిన ఈ భేటీలో ఏపీలో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి, గేమ్ చేంజర్ మూవీ టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతితో పాటు ఇటీవల హైదరాబాద్లో జరిగిన సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన వంటి పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.జనవరి 4న రాజమండ్రిలో గేమ్ చేంజర్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. పవన్ కళ్యాణ్ షెడ్యూల్ ప్రకారమే దిల్ రాజు ఈ డేట్ సెట్ చేసుకున్నారు. ఈ ఈవెంట్‌కు పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా రానున్నారు.

## ఆత్మగౌరవం కోసం టిడిపిలో చేరుదాం

### యూనిట్ ఇన్‌ఛార్జి నెమళ్ళూరు బుజ్జి



శ్రీకాళహస్తి ,డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక ): స్వతంత్ర భారతావనిలో ఎంతోమంది స్ఫూర్తి ప్రదాతలను అందించిన తెలుగు నేలను కాపాడుకోవడానికి, తెలుగువారి ఆత్మగౌరవం కోసం శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరుదాం రండి అని తెలుగుదేశం పార్టీ, సాంస్కృతిక విభాగం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు 13 వ యూనిట్ ఇన్‌ఛార్జి నెమళ్ళూరు బుజ్జి పిలుపునిచ్చారు.అగ్రవర్ణ అహంకారంతో పేట్రేగిపోయిన నాటి కాంగ్రెస్ పార్టీకి ఎదురొడ్డి పోరాడి, లక్షలాది బడుగు బలహీన వర్గాల కుటుంబాలను బానిస బ్రతుకులలో నుండి బయటకు తేవడానికి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీకి జీవం పోసిన నాటి నుండి నేటి వరకు ప్రతీ తెలుగుతల్లి బిడ్డ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యత్వం తీసుకోవడం గౌరవానికి, బాధ్యతకు గుర్తుగా భావించడం జరుగుతోందని బుజ్జి తెలిపారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి గెడిపూడి విజయకుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరుగుతోందని బుజ్జి తెలిపారు.తమ సొంత ఖర్చులను కొంత తగ్గించుకొని వంద రూపాయల సభ్యత్వ రుసుమును తామే చెల్లిస్తున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను చూస్తే గర్వంగా ఉందని వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి పేర్కొన్నారు.నాటి కాంగ్రెస్ పార్టీ అణచివేత రాజకీయాల నుండి, నేటి వైసిపి పైశాచిక పాలన వరకు తెలుగు జాతిని సంఘటితంగా ఉంచుతూ, తెలుగు నేలను ఆత్మ గౌరవానికి ప్రతీకగా తీర్చిదిద్దిన తెలుగుదేశం పార్టీ కుటుంబంలో చేరడం తమ బాధ్యతగా భావిస్తున్న ప్రతీ ఒక్కరికీ వేల వేల వందనాలు సమర్పిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 22 వ వార్డు అధ్యక్షుడు పూల శేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు శివకుమార్, లోకేష్, రమేష్, శేషయ్య, భవాని, రేఖ, శంకరమ్మ, మీనాక్షి, గంగమ్మ, చంద్రకళ, నంద, మణెయ్య, రమణ, గోపాల్, పెంచులమ్మ, మునికృష్ణయ్య, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్ ను కలిసి జిల్లా సమస్యలను తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



శ్రీకాళహస్తి, డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక): తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ని కలిసి జిల్లాలోని పలు సమస్యలను తెలియజేసి ఆ సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపవలసినదిగా కలెక్టర్ ని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు వారు తెలిపిన సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, చిరంజీవి, పూల రాణి తదితరులు పాల్గొన్నారు.

## పగడం చెట్టుకు ప్రమాదం



శ్రీకాళహస్తి ,డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక ): శ్రీ కాళహస్తీశ్వరా లయంలోని పగడం చెట్టుకు ప్రమాదం జరిగింది. భక్తుల తాగునీటి కొళాయిలున్న వైపు పెద్ద కొమ్మ సోమవారం సాయంత్రం విరిగి పడింది. అయితే అదృష్టవశాత్తు భక్తులెవరు ఆ సమయంలో లేరు. దీంతో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. ప్రమాదం జరిగిన వెంటనే దేవస్థానం అధికారులు స్పందించి పడిపోయిన చెట్టు కొమ్మను తొలగించే ప్రయత్నం చేశారు. సుమారు 300 సంవత్సరాల నాటి పగడం చెట్టుకు ప్రమాదం జరిగింది.

## శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివయ్య భక్తులకు ప్రసాదం పంపిణీ



శ్రీకాళహస్తి ,డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక ):శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణ చాటబల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ పూర్వజన్మ సుకృతం ఉండి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మనం శివయ్య పాదాల చెంత జన్మించామని అటువంటి పుణ్యక్షేత్రంలో శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయటం తద్వారా ప్రతి ఒక్కరు భగవద్గీత చదవాలని సదుద్దేశంతో భగవద్గీత అమూల్యమైన గ్రంథాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేయడం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేయటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. శ్రీకృష్ణ చారిబుల్ ట్రస్ట్ సభ్యులు సహాయ సహకారాలు ఎంతో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్ఞానమ్మ వారి మధు రెడ్డి మాజీ బోర్డు నెంబర్లు సున్నపు లక్ష్మీపతి రెడ్డి అత్యంజేరి బాలాజీ వన్నె కుల క్షత్రియ నాయకులు చింతకాయల సుధాకర్ రెడ్డి జగదీష్ రెడ్డి షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### కదిరిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు చైతన్య సదస్సు...

### సమావేశంలో డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా



హిందూపురం, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక) : కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీయని భారతదేశ ప్రజలకు ఎన్నో విధాల సేవందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అంటువంటి జాతీయ పార్టీలో మనందరం ఉండడం మన అదృష్టమని డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా అన్నారు.కదిరి పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ భవనంలో ఆదివారం సాయంత్రం కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నిరంతరం కష్టపడి కాంగ్రెస్ పార్టీ బలపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యకర్తలు ఐక్యతగా వుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సమైక్యంగా కృషి చేయాలి అన్నారు.మండల, పట్టణ కన్వీనర్లు , ఇన్చార్జీల పదవులు ఇవ్వబోతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలని సూచించారు. వారి పనితీరును ఆధారంగా పదవులు రాబోతున్నాయని తెలిపారు.ఇదే సందర్భంలో జిల్లా ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**2న మాజీ ప్రధానమంత్రికి సంతాప సభ....**

హిందూపురంలో డిసిసి అధ్యక్షులు ఆధ్వర్యంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనవరి 2న సాయంత్రం 4 గంటలకు దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు సంతాప సభ కార్యక్రమానికి హిందూపురం నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

# అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీగా పోలీసు కానిస్టేబుల్ నియామక దేహ ధారుఢ్య పరీక్షలు ప్రారంభం

కడప డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక) :పోలీసు నియామక పక్రియలో భాగంగాడప ఉమ్మడి జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కడప నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం(డి.టి.సి) లో దేహదారుఢ్య (పీఎంటి,పిఈటి)పరీక్షలు మొదటి రోజు ప్రారంభమ య్యాయి.ఈ సంధర్భంగా సోమవారం డి.టి.సి లో కడప జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు దేహ ధారుఢ్య సామర్థ్య పరీక్ష లను,ప్రారంభించి పర్యవేక్షించారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ పోలీసు కానిస్టేబు ల్ ప్రిలిమినరీ పరీక్షను పూర్తి చేసిన అభ్యర్థులకు ఈ రోజు నుండి ఫిజికల్ మెజర్ మెంట్, ఫిజికల్ ఎఫిషియన్సి టెస్ట్ లు ప్రారంభమయ్యాయన్నారు.కడప జిల్లాలో 4,492 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారన్నారు.ప్రతి రోజు 6 వందల మంది అభ్యర్థులు దేహ దారుఢ్య పరీక్షలలో పాల్గొంటారని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధంగా ఉంచామ న్నారు.ప్రతి రోజు అభ్యర్థులకు



మొదట గా సర్టిఫికెట్స్ పరిశీలన, ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ చేస్తారు. తర్వాత బయోమెట్రిక్ తీసుకుంటారు.దేహదారుఢ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు.దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి ఆరోపణలు,పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక ఆర్.ఎఫ్.ఐ.డి కంప్యూ టరైజ్డ్ టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. డిజిటల్ గా, పారదర్శకంగా ఈవెంట్స్ నిర్వహిస్తున్నా మన్నారు.దేహాదారుఢ్య పరీక్షలకు హాజ రయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఖచ్చితంగా ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని, నోటిఫికేషన్ వచ్చిన తర్వాత జారీ చేసిన లేటెస్ట్ కుల ధృవీకరణ సర్టిఫికెట్,నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు.వాటితో పాటు ఆధార్, స్టేజ్ -2, స్టడీ, మార్క్స్ లిస్ట్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సర్టిఫికెట్లు అటెస్ట్ చేసినవి తప్పనిసరిగా తీసుకుని రావాల న్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ బి.రమణయ్య డి.ఎస్.పిలు,సి.ఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు, ఆర్.ఎస్సైలు, ఐ.టి కోర్ టీమ్, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు పాటించాలి

డోన్, డిసెంబర్ 30( ఆంధ్ర పత్రిక): 2024వ సంవత్స రానికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదికి 2025 కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి నంద్యాల జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య డోన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి అనగా 31-12-2024 న ఈ క్రింది తెలిపిన నిభందనలను పాటించి పోలీస్ వారికి సహకరించవలసినదిగా డోన్ డిఎస్పి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.న్యూ ఇయర్ ఈవెంట్స జరుపుకునే వారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి.మరియు %జజ% కెమరాల పర్యవేక్షణ తప్పనిసరియని, నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించాలని మరియు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గం.,ల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం). రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనల తనిఖీ చేపట్టనున్నం దున అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుందని తెలిపారు.మేగజైన్స్, హోర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని



ప్రకటనలు గాని వేడుకలకు సంభందించి చేయరాదని,.వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు అనుమతించబడవని, అవుట్- డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చడానికి అనుమతి ఇవ్వట్లేదని స్పష్టం చేశారు. మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటాయని తెలిపారు. వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదని,మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదని, వాహనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదని, డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని , బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు.ఆకతాయిలు మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్ లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు మరియు డిజిటల్ కెమేరాలు ఉపయోగిస్తున్నాము.శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని,నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని డిఎస్పి శ్రీనివాసులు తెలియజేశారు. సమావేశంలో పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, రూరల్ సీఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

పాలసముద్రం నవంబర్ 30(ఆంధ్ర పత్రిక) : ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ బడులు తీర్చిదిద్దండి ఆధునిక పద్ధతులను పాటించి, విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేయండి పిల్లలను క్రమశిక్షణగా పెంచే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే సమన్వయంతో పని చేయండి.., ప్రభుత్వ విద్యాసంస్థలకు పూర్వ వైభవాన్ని తీసుకురండి పాఠశాలల నిర్వహణ కమిటీ సభ్యుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల తదితరులు పాల్గొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనని తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్. ఆధునిక విద్యా విధానాలను పాటించి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు సూచించారు.సోమవారం చిత్తూరు బివిఎస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై.., స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల కర్తవ్య నిర్వహణ పై అవగాహన కల్పించారు. అంతకుముందు బివిఎస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎస్ ఎం సి చైర్మన్ నాగేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి బాబు, అధ్యాపకులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.జ్యోతి ప్రజ్వలనతో పాఠశాలల నిర్వహణ కమిటీ సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. విద్యా విధానమే అన్నింటికీ



మూలమన్నారు. ఈ నేపథ్యంలో విద్యా విలువలను మరింతగా పెంపొందించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తున్నారని ఆయన చెప్పారు. అయితే అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ బడుల ప్రాధాన్యతను, వాటి గొప్పతనాన్ని నేటి తరం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు గుర్తించకపోవడం బాధాకరమన్నారు. 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ప్రభుత్వ బడుల మనుగడ ఎందుకు ప్రశ్నార్థకంగా మారింది..,? దీనికి కారణం ఎవరు..? అన్న విషయాలు ప్రస్తుతం చర్చ నీయాంశంగా మారాయన్నారు. దీని పై ఇటు తల్లిదండ్రులు అటు అధ్యాపకులు దృష్టి సారించి, విలువలతో కూడిన విద్యను బోధిస్తూ.., విద్యార్థుల ఉన్నతకి పాటుపడుతున్న ప్రభుత్వ విద్యాసంస్థలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ పిలుపునిచ్చారు. స్మార్ట్ ఫోన్లకు పిల్లలను దూరం చేయాలని చెప్పిన ఎంపీ దగ్గు మళ్ల ప్రసాదరావు..,ఆధునిక పద్ధతులను పాటించి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, విద్యార్థుల ఉజ్వల భవితకు పునాది వేయాలని తెలియజేశారు. విద్యార్థులు పెడదోవ పట్టకుండా క్రమశిక్షణగా పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన టీచర్లు, పేరెంట్స్ని కోరారు.చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ .. ప్రభుత్వ బడులే సమాజాభివృద్ధికి ఆనవాళ్ళన్నారు. చిత్తూరులోని బివిఎస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎందరో విద్యార్థుల ఉన్నతకి బాటలు వేసిందనీ గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన వారంతా ఉన్నత శిఖరాల అధిరోహించారని చెప్పారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించి, ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మెల్యే గురజాల సూచించారు. చూడ చైర్ పర్సన్ కట్టారి హేమలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని తెలిపారుఈ కార్యక్రమంలో చిత్తూరు మేయర్ అముద, ఏ.పి.ఉమెన్ కార్పోరేషన్ మాజీ మెంబర్ వై.వి.రాజేశ్వరి,ఎం.ఈ.వోలు సెల్వరాజ్, మోహన్, పాఠశాలల అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన పార్టీ సిపిఐ

### సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కె రామకృష్ణ

చీరాల ,డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక ): ప్రజల హక్కులపై ఉద్యమ స్ఫూర్తితో ఉద్భవించిన పార్టీ సిపిఐ అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం గడియార స్తంభం సెంటర్ లో ఏర్పాటుచేసిన బహిరంగ సభను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడారు. మొదటగా దేశంలో అన్ని వర్గాల ప్రజల హక్కులకై ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. ముఖ్యంగా కార్మికులు, ఉద్యోగులు మరియు వ్యవసాయకర రంగాల కూలీల హక్కులకై పోరాటం చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ ది అని పేర్కొన్నారు. పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయింది సందర్భంగా దేశంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ సిపిఐ పార్టీ ప్రజల హక్కులపై పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. పోరాటాల ద్వారానే ప్రజలు తమ హక్కులు సాధించుకోగలరని అన్నారు. సభకు హాజరైన మరి కొంతమంది వక్తలు సిపిఐ పార్టీ ప్రజల హక్కులకై చేసిన పోరాటాలను వివరించారు. ఈనాటి బహిరంగ సభకు ఇంకా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసన మండలి సభ్యులు కామ్రేడ్ జెల్లి విల్సన్ గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ ఎస్ వెంకటసుబ్బయ్య, బాపట్ల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తన్నీరు సింగరకొండ, స్థానిక సిపిఐ పార్టీ నాయకులు బత్తుల శామ్యూల్, వెంకట్రావు, అచ్యుతుని బాబురావు, తదితర సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దెబ్బలు పడతాయి రా! బాబు దెబ్బలు పడతాయి రా..!





**విచక్షణారహితంగా బెత్తంతో ఉపాధ్యాయుడి దండన-మా పిల్లలకు రక్షణ లేదా?- ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు?-తాళ్ల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడి దెబ్బలు తాళలేక విద్యార్థులు, తల్లిదండ్రుల గగ్గోలు**

**తాళ్లపాలెం (బందరు మండలం) డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** మా పిల్లలకు రక్షణ లేదా? ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు విచక్షణా రహితంగా కొట్టడంలో గల ఆంతర్యం ఏమిటి? పిల్లల ఆర్తనాదాలు, శరీరం పై వాతలు చూడలేక ఆవేదనతో తాము పాఠశాలకు వచ్చాం అని, విషయం పూర్తిగా తెలుసుకోవడానికి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు అందుబాటులో లేరని సెలవు పెట్టినట్టుగా తెలి సిందని తలిదండ్రులు అన్నారు . ఈ ఉపాధ్యాయుడు శనివారం నాడు విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సెలవు దినం అయినం దున సోమవారం ఉదయమే పాఠశాలకు వచ్చి తమ నిరసన తెలి పారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అక్కడకి ఏఎస్ఐ కూడా రావడం జరిగింది.ఈ ఉపాధ్యాయుడు సోమవారం సెలవు పెట్టినట్లుగా తెలుస్తోంది. తప్పు చేయకపోతే సెలవు పెట్టి వెళ్లడంలో గల ఆంతర్యం ఏమిటి? అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల హెచ్ఎం తో, పాఠశాలలో జరుగుతున్న అస్తవ్యస్త పరిణామాలపై చర్చించారు. అంతేకాదు ఆ ఉపాధ్యాయుడిని, సస్పెండ్ చేసి, ఇక్కడ నుండి తక్షణమే బదిలీ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. శనివారం నాడు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు సకా లంలో తన తరగతికి హాజరు కాలేదని విచక్షణారహితంగా దాదాపు 25 మంది పిల్లల్ని , దండించారని ఆవేదన చెందారు.తాము మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యువ కెరటాలు కార్య క్రమం విజయవంతం కావడానికి, రిహార్సల్స్ కి వెళ్ళినట్లుగా విద్యా ర్థులు తెలుపుతున్నారు. ఇది కూడా విద్యలో భాగమే కదా అని అన్నా రు. అయినా తాము సకాలంలోనే హాజరయ్యామని తరచూ ఉపా ధ్యాయుడు కొట్టడం వల్ల, మందలించడం వల్ల, గత్యంతరం లేక తమ తల్లిదండ్రులకు ఈ విషయం శనివారం తెలిపామని విద్యా ర్థులు తెలియజేశారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యా ర్థులు తమను ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు విచక్షణారహితంగా దండించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక తమతో 50 వరకు గుంజీలు కూడా తీయించారని, తెలిపారు. ఆడపిల్లలు, మగ పిల్లలు అనే తేడా లేకుండా విచక్షణారహితంగా ఉపాధ్యాయుడు దం డించడం ఏమిటి? అని, ఉపాధ్యాయులంటే తమకు గౌరవం అని, కళ్ళతో భయపెట్టాలి గాని, భౌతిక దాడులు ఎందుకని తల్లి దం డ్రులు శిరిగినేని లక్ష్మీ ప్రసన్న, బోట్ల సుబ్రహ్మణ్యం, కర్రె రాజేష్, తీవ్ర ఆగ్రహంతో సోమవారం హెచ్ఎం ని కలుసుకోవడానికి పాఠశాలకు వచ్చారు.

తమ పిల్లల్ని వీపు మీద, చేతుల మీద కాళ్ళ మీద, విచక్షణారహితంగా ఉపాధ్యాయుడు కొట్టడంలో గల ఆంతర్యం ఏమిటి? అని ప్రధానోపాధ్యాయినిని,ప్రశ్నించారు. తమకు ఉపాధ్యా యులు అంటే ఎనలేని గౌరవం, మర్యాద, అని ఇంత విచక్షణా రహితంగా ఒక ఉపాధ్యాయుడు కొట్టడం తీవ్ర ఆవేదనకు గురిచేసి ందని తల్లిదండ్రులు తమ బాధను వ్యక్తం చేశారు. విద్యా కమిటీ చైర్మన్ మన్నెం వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ఉపా ధ్యాయుడు తమ పాఠశాలలోని పిల్లల్ని విచక్షణారహితంగా దండించడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, తాము ఈ విషయం బందరు ఎంపీ దృష్టికి, మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకు వెళ్లామని తెలిపారు.

ఈ ఉపాధ్యాయుడు ఇక్కడ పనిచేయడానికి వీలు లేదు, తక్షణం సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. విషయాన్ని ప్రధానోపాధ్యాయినికి, డి వై ఈ ఓ కి, ఎం ఈ ఓ కి తెలిపామన్నారు. ఇన్చార్జి డి ఈ ఓ శేఖర్ సింగ్, ఎంఈఓ 1 దుర్గాప్రసాద్, ఎం ఈ ఓ 2 గురుప్రసాద్ లు పాఠశాలలో జరిగిన విషయాలు విచారణ చేయడానికి సోమవారం విచ్చేశారు. ఈ విష యమై మీడియా ఇంచార్జ్ డిఈవో ని ప్రశ్నించగా విష యం తెలుసుకుందామని వచ్చామని తేలిగ్గా చెప్పడం గమనార్హం. తల్లిదండ్రులు మాత్రం, తాము ఇంత తీవ్ర ఆవేదనలో ఉంటే, విషయం తెలుసుకోవడం ఏమిటి? పిల్లలపై అధికారులకు ఇంతేనా ప్రేమ? అని తీవ్ర స్వరంతో విద్యా కమిటీ చైర్మన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలి కదా అని ప్రశ్నించారు.

## మాజీ మంత్రి పేర్ని నాని సతీమణికి ముందస్తు బెయిలు



**మచిలీపట్నం, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** రేషన్ బియ్యం మాయం కేసు లో మాజీ మం త్రి పేర్ని నాని సతీమణి జయ సుధ కు ముందస్తు బెయిల్ మంజూరు చేసారు. బెయిల్ మంజూరు చే స్తూ 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చారు.విచారణలో పోలీ సులకు సహకరించాలని న్యా య మూర్తి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఐఆర్ సీటీసీ స్విగ్గీ భాగస్వామ్యంతో విజయవాడ స్టేషన్‌లో అత్యధిక డెలివరీలు

**విజయవాడ ,డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** ప్రముఖ ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫారం స్విగ్గీ 21,793 డెలివరీలతో దేశంలోనే అత్యధిక సంఖ్యలో రైలు ఆర్డర్‌లను అందించడం ద్వారా ఐఆర్ సీటీసీ స్విగ్గీ భాగస్వామ్యంలో విజయవాడ రికార్డు సృష్టించిందని స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిద్ధార్థ్ భకూతెలిపారు.రైళ్లలో కంఫర్ట్ ఫుడ్ నుండి డైనింగ్ అవుట్ అడ్వెంచర్స్ వరకు 2024లో విజయవాడ స్విగ్గీ ఎలా ఉంది అనే అంశాలపై చేసిన అధ్యయనం వివరాలను ఆయన వెల్లడించారు. విజయవాడ లో మునుపెన్నడూ లేని విధంగా ఆహారం పట్ల మక్కువతో 2024 జరుపుకుందన్నారు. స్విగ్గీ నగరంలో తన పాద ముద్రను విస్తరించడంతో, విజయవాడ యొక్క ఆహార కథనంలో ఇది ముఖ్యమైన భాగంగా మారిందన్నారు.

నగరవాసులుచికెన్ బిర్యానీపై 6.08 లక్షల ఆర్డర్‌లతో ఇది విజయవాడకు ఇష్టమైన వంటకం అని తేలిందన్నారు.వెజ్ ఇడ్లీ, వెజ్ దోస బ్రేక్‌ఫాస్ట్ స్టేపుల్స్ కి లక్షల ఆర్డర్లు వచ్చేయన్నారు. చిరుతిండి విషయానికి వస్తే, విజయవాడ క్రిస్పీ చికెన్ నగ్గెట్స్‌ను ఇష్టపడిందని, ఆ తర్వాత పొటాటో ఫ్రైస్ చికెన్ రోల్స్‌ను ఇష్టపడతారన్నారు. చాక్లెట్ లావా కేక్, బెల్జియన్ చాక్లెట్ వాఫిల్, బెల్జియన్ చాక్లెట్ కేక్ కి మంచి డిమాండ్ ఉందన్నారు.విజయవాడలో పండుగల సమయంలో కూడా ప్రత్యేకంగా ఆర్డర్ వచ్చాయని, రంజాన్ పండుగకు 9,571 ఆర్డర్‌లు లభించాయని, దీపావళి పండుగకు స్విగ్గీ కి పెద్ద ఎత్తున ఆర్డర్ లభించేయని కాజా, మిల్క్ కేక్, పూర్ణం బూరెలు మరియు చూర్ణా వంటి ప్రత్యేకమైన డెజర్ట్‌లను ఎంచుకున్నారనీ చెప్పారు. మొత్తం మీద విజయవాడ నగరవాసులు ఆన్ లైన్ ఫుడ్ ఆర్డర్లకు స్విగ్గీ ను ప్రధానంగా ఎంపిక చేసుకున్నట్టు చెప్పారు.

## గంపలగూడెం మండల ఎంపీడీవోగా పీవీఎస్ నాగేశ్వరరావు



**తిరువూరు (గంపలగూడెం) డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** గంపలగూడెం ఎంపీడీ వో గా పివిఎస్ నాగేశ్వరరావు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో జరిగిన బదిలీలో ఎం చెన్నయ్య ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయన కూడా మధ్యంతర బదిలీలో భాగంగా అమ రావతి ఖజానా శాఖ కు బదిలీ అయ్యారు. దీంతో ఉన్నతాధికారులు అక్క డే ఈవోపిఆర్డిగా పనిచేస్తున్న దాకరపు బాబురావుకు తాత్కాలిక బాధ్య తలు అప్పగించారు.

తాజాగా తిరువూరు ఎంపీడీవో కార్యాలయంలో పరి పాలన అధికారిగా పనిచేస్తున్న పి వి ఎస్ నాగేశ్వరావు ను పూర్తిస్థాయి ఎంపీడీవో గా గంపలగూడెం మండలానికి ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో దాకరపు బాబురావు నుండి నాగేశ్వరరావు పదవి బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్న పి వి ఎస్ నాగేశ్వరరావును కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళల కోసం మొట్టమొదటి జీవిత బీమా ఉత్పత్తి ఐసిఐసిఐ ప్రూ విష్ విడుదల

**విజయవాడ,డిసెంబర్ 30(ఆంధ్రపత్రిక):** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన, జీవిత బీమా పరిశ్రమలో మొట్టమొదటి ఆరోగ్య ఉత్పత్తి 'ఐసిఐసిఐ ప్రూ విష్'ని విడుదల చేసింది. ఐసిఐసిఐ ప్రూ విష్ రొమ్ము, గర్భాశయ ముఖద్వార, గర్భాశయ క్యాన్సర్లు, గుండె జబ్బుల వంటి క్లిష్టమైన వ్యాధుల నిర్ధారణపై ఆరోగ్య కవర్ మొత్తంలో 100 శాతం తక్షణమే చెల్లిస్తుంది.

ముఖ్యంగా, ప్రీమి యం మొత్తం 30 సంవత్సరాల పాటు స్థిరంగా ఉంటుంది. ఈ ఉత్పత్తి యొక్క మరొక ముఖ్యమైన లక్షణం ప్రీమియం హాలీడే. అంటే కస్టమర్ ప్రీమియం చెల్లింపు వ్యవధిలో ఎప్పుడైనా 12 నెలల పాటు ప్రీమియంలను చెల్లించకుండా ఉండే అవకాశం ఉంది. కస్టమర్‌లకు ప్రసూతి సమస్యలు, నవజాత పుట్టుకతో వచ్చే వ్యాధులకు సంబంధించిన కవర్ తీసుకునే అవకాశాన్ని కూడా అందిస్తుంది.

## నూతన ఒరవడితో నిర్మాణాత్మక అభివృద్ధి

**- స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టి- అన్ని రంగాల్లో 15 శాతం సగటు వృద్ధి సాధనకు చర్యలు- టూరిజం హబ్‌గా జిల్లాను తీర్చిదిద్దేందుకు కసరత్తు- కొత్త టూరిజం ప్యాకేజీ రూపకల్పనకు భాగ ఓస్వామ్య పక్షాలతో చర్చలు- పారిశ్రా మిక వృద్ధికి, ఉపాధి సృష్టికి వీలుకల్పించే ఎంఎస్ఎంఈ అభివృద్ధికీ చర్యలు- సమష్టి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దాం- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ ,డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక):** కొత్త సంవత్సరంలో నూతన ఒరవడితో నిర్మాణాత్మక అభివృద్ధికి చేసే కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమష్టి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ వీసీ హాల్‌లో మీడియా సమావేశం నిర్వహి ంచారు. జిల్లా సమగ్రాభివృద్ధికి కొత్త సంవత్సరంలో చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం కీలక భాగస్వామ్యంతో బుడమేరు వరదల సమయంలో చేసిన కృషి మంచి ఫలితాలు ఇచ్చిందని.. సహాయ చర్యలతో పాటు ఆర్థిక సహాయ పంపిణీ వరకు బాధితులకు అండగా నిలవడంలో విజయవంతమయ్యామని పేర్కొన్నారు. ఇదేవిధంగా కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు టీమ్ ఎన్‌టీఆర్ కృషిచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశంతో రూపొందించిన స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టిపెడుతున్నామని, 15 శాతం సగటు వృద్ధికి ఇప్పటికే అధికారులను సన్నద్ధం చేసినట్లు వివరించారు. పారిశ్రామిక వృద్ధితో పాటు పెద్ద ఎత్తున ఉపాధి సృష్టికి వీలుకల్పించే ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సేవా రంగం వృద్ధిలో భాగంగా జిల్లాను టూరిజం హబ్‌గా మార్చేందుకు కృషిచేస్తున్నామని.. కొత్త టూరిజం ప్యాకేజీ రూపకల్పనకు భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. పర్యాటక గైడ్లు ఏర్పాటు వంటి ప్రయోగాత్మక కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. నవ రాజధాని అమరావతికి ముఖద్వారమైన విజయవాడను పరిశుభ్ర, హరిత, సమృద్ధి నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ఎన్‌జీవోలు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు తదితరుల సూచనలు, ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

**సంక్షేమం, అభివృద్ధికీ సమ ప్రాధాన్యం:**

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధికీ సమ ప్రాధాన్యమిస్తున్నామని.. కొత్త వత్సరంలోనూ ఇదే పంథా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనం తప్పక అందుతుందని స్పష్టం చేశారు. డబ్బు ఆదాతో పాటు ప్రతి ఒక్కరినీ పునరుత్పా దక ఇంధన వినియోగం దిశగా నడిపిం చేందుకు పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని కొత్త సంవత్సరంలో మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపే దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ప్రతి జిల్లా అధికారినీ నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి ప్రధానమ పేర్కొన్నారు.

నైపుణ్యాభివృద్ధికి ఉపాధి కల్పనను అనుసంధానం చేస్తూ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని వివరించారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. మీడియా నిర్మాణాత్మక సూచనలు చేస్తూ జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

## విలువలతో కూడిన విద్యతోనే సార్ధకత

### బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 30, (ఆంధ్రపత్రిక) :** విలువలు ప్రధానంగా విద్యాభ్యాసం సాగాలని, అప్పుడే నేర్చుకున్న విద్యకు సార్థకత లభిస్తుందని ప్రముఖ ప్రవచనకర్త 'సమన్వయ సరస్వతి' బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. కె.బి.ఎన్ కళాశాల తెలుగు విభాగం, ఐ.క్యు.ఎ.సి సంయుక్త నిర్వహణలో సోమవారం కళాశాలలో 'విద్య – విలువలు' అంశంపై ప్రవచన కార్యక్రమం జరిగింది. షణ్ముఖ శర్మ మాట్లాడుతూ అన్నిటికన్నా విలువైనది జీవితం అని, క్షణికావేశాలతో జీవితాన్ని అంతం చేసుకోకూడదన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉత్తమ ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలని, కానీ ప్రస్తుత యువత మితి మీరి చేస్తున్న సాంకేతిక వినియోగం యువతరాన్ని తప్పుదోవ పట్టిస్తోం దన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత శారీరక, మానసిక బలాన్ని పెంచుకుని, దేశం కోసం జీవితాన్ని అంకితం చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతు రామకృష్ణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, ఇతర కమిటీ సభ్యులు షణ్ముఖశర్మను ఘనంగా సత్కరించారు.

## విజయవంతంగా 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు





**విజయవాడ, డిసెంబర్ 30, (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ కృష్ణా తీరం, అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం, కాకరపర్తి భావనారాయణ కళాశాలలో జరిగిన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు విజయవంతంగా సాహితీ సదస్సులు, సమ్మేళనాలు సాహితీవేత్తల ప్రసంగాలతో తెలుగు సాహిత్యం వెలుగులీనింది. ఆ కార్యక్రమం, శ్రీ యన్ వి రమణ పూర్వ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు, సభ ప్రారంభం చేయగా, శ్రీమతి శైలజా కిరణ్, ఈనాడు సంస్థల అధినేత జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసభలో మహిళల సదస్సు లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళలు వక్తలుగా పాల్గొన్నారు. ఆ మహిళా సదస్సు చెరుకూరి రామోజీరావు పేరిట ప్రధాన వేదికపై విశాఖనగరానికి చెందిన ప్రముఖ రచయిత్రి, విద్యావేత్త డాక్టర్ దేవులపల్లి పద్మజ, సమాజంలో నేటి మహిళ పాత్ర– తెలుగు భాషపై ప్రభావం అనే అంశంపై ప్రసంగించారు. చైతన్యవంతమైన ప్రగతిసాధనకి భాషా– సంస్కృతులే మూలమని దానికి మహిళలే బాట వేయాలన్నారు.ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్న ఈ సదస్సు ను గౌరవనీయులు ప్రధాన న్యాయ మూర్తులు నూతలపాటి వారు, సభనిర్వాహకులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ , మాజీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ ఈ కార్యక్రమం ప్రత్యక్షంగా హాజరవడం కవయిత్రికి సంతోషం కలిగించిందని చెప్పారు. సుమారు వేయి మందితో సభ నిర్విరామంగా మూడు వేదికల్లో జరిగాయన్నారు.

ఈ మహిళల ప్రసంగం అనంతరం ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రచయిత్రిని సత్కరించిన చిత్రం. ఈ వేదికపై రచయిత్రి స్వీయరచన వ్యాస సంపుటి, మన పండు గలు శీర్షికన వ్యాస సాహితీ 3 , ఆమె 14 పుస్తకం ఆవిష్కరించారు. వేదికపై గేయ రచయిత అనంత శ్రీరామ్, చిత్రరంగ ప్రముఖులు అంబికా కృష్ణ, సభా నిర్వాహకులు , మొదల గువారు చిత్రం లో చూడవచ్చు.

## బెరాకా మినిస్ట్రీస్ సేవలు వెలకట్టలేనివి

### మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక):** బెరాకా మినిస్ట్రీస్ సేవలు వెలకట్టలేనివని, తమ సంస్థ ద్వారా డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ పేదలను, విద్యార్థులను అన్నా ర్తులను నిరంతరం ఆదుకోవడం అభినందనీయమన్నారు.స్థానిక ఇందిరమ్మ కాలనీకి చెందిన పేద విద్యార్థిని ఎం.డి.భారక్ తున్నీషా కి మెరుగైన సాంకేతిక విద్యాభ్యాసానికి వీలుగా బెరాకా మినిస్ట్రీస్ సంస్థ ద్వారా కిరణ్ పాల్ సౌజన్యంతో రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , శాసన మండలి మాజీ ఛైర్మన్, రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ.షరీఫ్ చేతులు మీదుగా మంత్రి నివాసంలో ల్యాప్ టాప్ పంపిణీ చేశారు. తనకు లాప్టాప్ అందించినందుకు ఆ విద్యార్థిని, కుటుంబ సభ్యులు, కిరణ్ పాల్ కి, మంత్రి రవీంద్ర కు, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు సమానావకాశాలు కల్పించాలి

### గాంధీనాగరాజన్ డిమాండ్



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 30, (ఆంధ్రపత్రిక) :** మహిళలకు దేశంలో సామాజిక, రాజకీయ , ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన జనవరి 30వ తేదీని పురస్కరిం చుకొని ప్రతి నెల 30వ తేదీన గాంధీ నాగ రాజన్ వివిధ రూపాల్లో నిరసన వ్యక్త ం చేస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం తెనాలిలో దండియాత్ర –2 లో భాగంగా ఆయన నగరంలో ఆటో ద్వారా ప్రచార యాత్ర చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశ వ్యాప్తంగా మతాల మధ్య, ప్రజల మధ్య ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడిందని విమర్శించారు. అలాగే తాను కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీకి భారతదేశంలోని పరిస్థితులను వివరిస్తూ ఒక లేఖ రాయడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా గ్రామా ల్లో తక్కువ ఖర్చుతో మహానాడులు నిర్వ హించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, తద్వారా ప్రజాస్వామ్య రక్షణకు కృషి చేయాలని రాహుల్ గాంధీని ఆ లేఖలో కోరడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ చూపిన బాటలో రాహుల్ గాంధీ దేశమంతా పర్యటించి ప్రజలను చైతన్యవంతం చేయాలని, బిజెపి ని కమ్యూ నిస్టులు సాయంతో దీటుగా ఎదుర్కోవాలని తాను కోరడం జరిగిందన్నారు. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి నివాళులర్పించిన అనంతరం నాగరాజన్ తన ప్రచార యాత్ర ప్రారం భించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గాంధీ ట్రస్ట్ బాధ్యురాలు బంగారు భారతి పాల్గొన్నారు.

## అసత్యప్రచారంపై పోలీసులకు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు ఫిర్యాదు



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 30, (ఆంధ్రపత్రిక) :** తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొత్తపేట పోలీసులకు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజ నేయులు ఫిర్యా దుచేసారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా గ్రూపు లలో తనపై అసత్య ప్రచారాలు చేస్తు న్నారన్నారు. తాను 1987వ సంవ త్సరం నుండి తెలుగుదేశం పార్టీ సభ్యుడునై ఉన్నానని, సదరు పార్టీలో క్రియాశీ లకంగా ఉండి పార్టీలో అనేక పదవులు చేసి, నేను తెలుగుదేశం పార్టీలో శాశ్వత సభ్యత్వం కలిగియున్న నా పై తప్పుడు ప్రచా రం చేయుచున్నారని పేర్కొన్నారు. అందు లో భాగంగా నాకు ఎటువంటి సంబంధం లేని వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీలో నేను సభ్యుడినని చెబుతూ నా ఫోటో ,నా వ్యక్తిగత వివరము లతో ఒక ఫేక్ ఐడి కార్డు ని సృష్టించి, నాకు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం ఉన్నట్లుగా చూపించుచూ, నా వ్యక్తిగత మరియు సామాజిక ప్రతిష్టకు భంగం కలిగేలా సదరు ఫేక్ ఐడీ కార్డును వివిధ గ్రూపు లకు చేరవేస్తూ కొంతమంది వ్యక్తులు దురుద్దేశ పూర్వకంగా, కుట్ర పూరితంగా వ్యవహరించుచున్నారని పోలీసులకు ఫిర్యాదుచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇలాంటి అసత్య ప్రచారులు చేయుచున్న వారిపై తగు చర్యలు తీసుకోనబడుతాయని ఈ సందర్భముగా తెలిపారు.

## పోలీస్ సెలక్షన్ ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి దేహదారుఢ్య పరీక్షలు



**మచిలీపట్నం, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇటీవల ప్రాథమిక పరీక్ష లో ( ప్రిలిమినరీ)ఉత్తీర్ణైన వారికి ఉమ్మడి కృష్ణాజిల్లా అభ్యర్థులకు స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.పటిష్ట బందోబస్తు నడు మ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నమన్న కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు.ఉమ్మడి కృష్ణాజిల్లా మొత్తం 7908 అభ్యర్థులకు గాను పురుషులు 6279 మంది కాగా మహిళలు1629 మంది..... మొదటి రోజు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ప్రతి రోజు 600 మందికి దేహదారుఢ్య పరీక్షలు ,ఇలా జనవరి 20 వరకు ఈవెంట్స్(స్పోర్ట్స్) నిర్వహించ నున్నారుఉమ్మడి కృష్ణాజిల్లా దేహ దారుఢ్య పరీక్షలకు హాజరైన అభ్యర్థు లకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసిన జిల్లా పోలీసులు ఈవెం ట్స్ (స్పోర్ట్స్) 1600 మీటర్లు,100 మీటర్లు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి ఫైనల్ పరీక్షకు హాల్ టికెట్లు ఆన్లైన్లో పోలీస్ బోర్డు పెట్టనుంది.

## కొత్త ఏసీ మోడల్‌లను ప్రారంభించేందుకు శామ్‌సంగ్ ప్రణాళిక

**విజయవాడ, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** శామ్‌సంగ్, భారతదేశపు అగ్రశ్రేణి వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, 2025లో ఒక డజనుకు పైగా ఎయిర్ కండిషనర్ల మోడళ్లను విడుదల చేయాలని యోచిస్తోంది. రూమ్ ఏసీ విభాగంలో ప్రాధాన్య బ్రాండ్‌గా మారాలని కోరుకుంటోన్న శామ్‌సంగ్ కొత్త ఏసీ మోడల్‌లు కంపెనీ యాజమాన్య బెస్పోక్ ఏఐ సొల్యూషన్‌ల ద్వారా అందించబడతాయి. శామ్‌సంగ్ యొక్క కొత్త ఏసీ శ్రేణి శక్తివంతమైన ఎయిర్ కండీషనర్ కోసం వినియోగదారుల డిమాండ్‌ను పరిష్కరిస్తుంది ఇది వేగవంతమైన, సౌకర్యవంతమైన శీతలీకరణ, ఇంధన ఆదా, సౌలభ్యం, మన్నికను గొప్ప సౌందర్యంతో మిళితం చేస్తుందని, ఈ ప్లాన్ గురించి డీలర్లు చెప్పారు.

## ప్రముఖ చిత్రకారుడు బొండా జగన్మోహన రావు పెయింటింగ్‌లతో రూపొందించిన 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 30, (ఆంధ్రపత్రిక) :** ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీత శిల్పి డాక్టర్ బొండా జగన్మోహన రావు కుంచె నుంచి జాలువారిన పెయింటింగ్ లతో కలకత్తాకు చెందిన డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ రూపొందించిన 2025 నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్ లను 64కళలు డాట్ కామ్. సంపాదకులు యల్లపు కళాసాగర్ ఆవిష్కరించారు. సోమవారం సాయంత్రం భవానిపురం హెచ్.బి. కాలనీలోని జగన్మోహనరావు నివాసంలోని బొండా ఆర్ట్ గ్యాలరీలో శ్రీకృష్ణదేవరాయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాత శివాలయం మాజీ చైర్మన్ పదిలం రాజశేఖర్ పాల్గొని బొండా జగన్మోహనరావును అభినందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గిరిజనుల జీవితాలపై బొండా జగన్మోహనరావు వందలాది చిత్రాలను గీశారని, అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులను ఆయన సాధించడం అభినందనీయమని అన్నారు. ఇంకా ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. సామాజిక శ్రేయస్సును కాంక్షిస్తూ చిత్రాలు గీస్తున్న బొండా జగన్మోహనరావు ను 'పద్మశ్రీ ' తో సత్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొండా జగన్మోహన రావు మాట్లాడుతూ తాను ట్రైబల్ లైఫ్ పై చిత్రించిన 24 పెయింటింగ్ లతో కలకత్తా కు చెందిన ప్రముఖ సాంస్కృతిక సంస్థ డ్రీమ్ పెయింట్ బ్రష్ వారు రెండు క్యాలెండర్లను రూపొందించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. సామాజిక స్పృహతో చిత్రకారులు తమ చిత్రాలను వేసి సమాజానికి తమ వంతు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండలం మాజీ ఎంపీటీసీ రామినేని వెంకటేశ్వరరావు, విజయవాడ దుర్గా బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ అల్లం పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు చిత్రకారులు బొండా జగన్మోహనరావును ఘనంగా సన్మానించారు.

## ఈ నెల 31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు

**- జిల్లాలో 2,30,619 పెన్షన్లకు రూ. 98.19 కోట్లు విడుదల**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ , డిసెంబర్ 30, (ఆంధ్రపత్రిక) :**రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక రోజు ముందే ఈ నెల 31వ తేదీ మంగళవారం 100 శాతం పెన్షన్ల పంపిణీకి అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్డీఏ పీడీ, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై కలెక్టరేట్ నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. ఏవైనా చిన్నచిన్న సమస్యలుంటే వెంటనే సరిదిద్ది ఉదయం ఆరు గంటల నుంచే పెన్షన్ల పంపిణీని ప్రారంభించాలని.. జిల్లాలో 2,30,619 పెన్షన్లకు రూ. 98.19 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. టెలికాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాసన పోటీలలో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ



**నూజివీడు డిసెంబర్ 30(ఆంధ్రపత్రిక ):** డిసెంబర్ 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు కే ఐ ఐ టీ యూనివర్సిటీ, భువనేశ్వర్ నందు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఆధ్వర్యంలో జరగిన జాతీయ స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల యోగాసన పోటీలలో నూజివీడు ట్రిపుల్ ఐటి రిథమిక్ యోగ విభాగంలో విజయభేరి మ్రోగించింది. మొత్తం 200 పైగా విశ్వవిద్యాలయాలు పాల్గొన్న ఈ పోటీలలో రిథమిక్ విభాగంలో టీ దుర్గా ప్రసాద్ – ఈ 1 కెమికల్ మూడవ స్థానం లో నిలిచి, బ్రాంజ్ మెడల్ సాధిం చాడు. ట్రిపుల్ ఐటి రిజిస్ట్రార్ ఆచార్య అమరేంద్ర దుర్గా ప్రసాద్ ని ఈ సం దర్భంగా అభినదించారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనతో సంస్థ పేరు ప్రతిష్టలు పెంపొందించారని ప్రసాద్ ను, యోగా శిక్షకుడు అక్కినేని సత్య శ్రీధర్ ని అభినందించారు. విజేతను ఏ ఓ లక్ష్మణ్, తదితరులు అభినందించారు. యోగ శిక్షకుడు సత్య శ్రీధర్ మాట్లాడుతూ యోగా విద్యార్థులు అకడమిక్స్ తో పాటు యోగాసన పోటీలలో అద్భుతంగా రాణిస్తున్నారు అని ఇది విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకల్లో బొకేలు, పూలమొక్కలు, పూల మాలలు, దుశ్శాలువల వంటివి వద్దు

**పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు వంటి ఉపకరించే వాటిని ఇస్తే మంచిది**



**ఏలూరు(నూజివీడు ),డిసెంబర్ 30:(ఆంధ్ర పత్రిక):** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తనను కలిసేందుకు, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు, తదితరులు పూల బొకేలు, మొక్కలు, పూల దండలు, దుశ్శా లువలతో కాకుండా పేద విద్యార్థులకు ఉపకరించే పుస్తకాలు, పెన్నులు వంటివి ఇస్తే మంచిదని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి సూచించారు.నిండు మనస్సుతో అభిమానంతో శుభాకాంక్షలు చాలు అని పేర్కొన్నారు. బొకేలు, పూల మాలలు, దుశ్శాలువలు తెచ్చే వారు అదే ఖర్చుతో "చదువుకునే పేద విద్యార్థులకు" ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులు వంటివి వినూత్నంగా అందించాలని సూచించారు.

## శాసనసభ్యుని సత్కరించిన ఎస్. ఎస్. ఆర్.



**బంటుమిల్లి, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** సోమవారం ఉదయం సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు కృష్ణా జిల్లా పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన తండ్రి దివంగత శాసన సభ్యులు కాగిత వెంకట్రావు తో తనకు వున్న 45 ఏళ్ళ అనునుబంధాన్ని గురించి చర్చించారు. స్థానికంగా జరగనున్న ఎలెక్ట్రానిక్, ప్రింట్ మీడియా సమావేశానికి తాను రావడం జరిగిందని ఇది ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు చెప్పారు. తాను తప్పనిసరిగా ఈ సమావేశానికి రాగలనని, పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కోసం తాను కృషిచేస్తానన్నారు.

## పేకాట శిబిరాలపై బంటుమిల్లి పోలీసుల మెరుపు దాడి..



**బంటుమిల్లి, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి ఎస్సై గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పేకాట శిబిరాలపై మెరుపు దాడి నిర్వహించారు. పెదతుమ్మిడి గ్రామ శివారు లో జోదమాడుతున్న 15 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి పదివేల 120 రూపాయల నగదును స్వాధీన పరుచుకున్నారు. అదేవిధంగా మల్లేశ్వరం గ్రామంలోని పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి 1650 రూపాయల నగదును స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడం జరిగింది.

## సీనియర్ పాత్రికేయులు సామాజిక సేవకులు

**ఎస్.ఎస్.ఆర్. "బయోగ్రఫీ" ఆవిష్కరించిన: ఎం.ఎల్. ఎ. కాగిత కృష్ణ ప్రసాద్**







**బంటుమిల్లి, డిసెంబర్ 30, (ఆంధ్రపత్రిక) :** తన నియోజక వర్గంలో ఉన్న ఎలెక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పెడన నియోజక వర్గం శాసన సభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ హామి ఇచ్చారు. బంటుమిల్లి రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ భవనంలో సోమవారం ఉదయం 11.30 గంటలకు సీనియర్ పాత్రికేయులు శ్రీ ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఎలెక్ట్రానిక్ ప్రింట్ మీడియా పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు "బయోగ్రఫీ" ఎం.ఎల్. ఎ. కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. బంటుమిల్లి బాచ్ అసోసియేషన్ అధ్యక్షులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాం బాబు), బంటుమిల్లి ఎం.పి.పి. వి. చిన బాబు, బంటుమిల్లి డి.సి. చైర్మన్ కాశీ విశ్వేశ్వర రావు, బంటుమిల్లి సెయింట్ జాన్స్ అకాడమీ అండ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సాబు జాన్, కొమ్మా రెడ్డి కిషోర్, బంటు.మి.ల్లి, కృత్తివెన్ను మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, ఒడుగు తులసీ రావు, సీనియర్ పాత్రికేయులు పి.వి. వేంకటేశ్వర రావు, బి. రాధా కృష్ణ, సూర్య దిన పత్రిక మచిలీపట్నం బ్యూరో కె. సతీష్, పాత్రికేయులు కాగిత రాంబాబు, పెడన ఎలెక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పి. రమణ , సుజ్ఞానం సతీష్, రిటైర్డ్ ఎ.ఎస్. ఐ. పరిమి కామేశ్వర రావు, పాత్రికేయులు వరద రాజులు, సత్యనారాయణ, పెడన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలపాటి ప్రసాద్, బంటుమిల్లి మండల డిప్యూటీ తహసీల్దార్, ఎం. ఇ. ఓ తదితరులు పాల్గొన్నారు. తొలుత దివంగత పత్రికేయులు మల్లిఖార్జున రావు (ఈనాడు మచిలీపట్నం స్టాఫ్ రిపోర్టర్), కూనపురెడ్డి వీరబాబు, కామ్రేడ్ పోసిన మోహన్ రావు, ఈదా రాంబాబు, అంగలూరి శ్రీనివాస రావు తదితరులకు సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు సంతాప ప్రకటన చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 70 అర్జీలు

**- ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టి పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ , డిసెంబర్ 30, (ఆంధ్రపత్రిక) :**ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించారు. అర్జీలను స్వీకరించిన అనంతరం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నమోదయ్యే అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు నిర్దేశ గడువులోగా తగిన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూకు 25, ఎంఏయూడీకి 13, పోలీస్ 6, విద్య 5, పంచాయతీరాజ్ 4, డీఆర్డీఏకు 3 అర్జీలురాగా ఏపీసీపీడీసీఎల్, మైన్స్ అండ్ జియాలజీ, గ్రామీణ నీటి సరఫరా విభాగాలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. ఆరోగ్యం, వ్యవసాయం, గృహ నిర్మాణం, పొల్యూషన్, ఉపాధి కల్పన, సర్వే అండ్ సెటిల్‌మెంట్, పశు సంవర్ధక, పారిశ్రామిక శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి పి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## లీ ఫార్మా అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## పారిశుద్ధ్య కార్మికులకు కిట్లపంపిణీ





**సామాజిక భాద్యత ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి-లీ ఫార్మా సేవలు అభినందనీయం-ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావు**

**విశాఖపట్నం,డిసెంబర్ 30:(ఆంధ్రపత్రిక):** సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం ప్రతి వ్యక్తి బాధ్యతగా తీసుకోవాలని,నిరంతరం లీ ఫార్మా లిమిటెడ్ సంస్థ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావు అన్నారు.లీ ఫార్మా లిమిటెడ్ వారు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా గాజువాక పురపాలకశాఖ కార్యాలయంలో ప్రాజెక్ట్ స్మార్ట్ వాక్ పేరిట ఫార్మా లిమిటెడ్ ఉచిత వైద్య శిబిరాన్ని గాజువాక నియోజక వర్గం శాసనసభ సభ్యులు పల్లా శ్రీనివాస రావు, లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఆళ్ల లీలా రాణి మరియు జీవీఎంసీ జోనల్ కమీషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రిలు ప్రాంభించారు. ఈ శిభిరంలో పారిశుద్ధ కార్మికులు మరియు జోనల్ సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు మరియు వైద్య, పోషకాహార సలహాలు వంటి సేవలను వినియోగించుకున్నారు. అలాగే శాసనసభ సభ్యులు వారిచే మరియు లీ ఫార్మా డైరెక్టర్ లీలా రాణిచే పోషకాహార కిట్లను, మంకీ క్యాప్లను పురపాలక సిబ్బందికి ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా లీ ఫార్మా సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు మున్ముందు ఇంక ఎక్కు వగా చేస్తామనీ తెలిపారు. ఎంఎల్ఏ పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈలాంటి కార్యక్రమానికి ఎల్లపుడు తన వంతు సహకరం అందిస్తాను అని తెలిపారు.

తదుపరి వైద్య శిబిరం లొ భాగంగా జోన్ల వారీగా పురపాలక శాఖ లొ వున్న 1400మంది సిబ్బంది కి ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తాను అని లీ ఫార్మా సమస్థ డైరక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది,లీ ఫార్మా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

## మత్స్యకార సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజుశ్రీనివాసరావు





**కలిదిండి,డిసెంబర్ 30(ఆంధ్రపత్రిక):**ఏలూరు జిల్లా కలిదిండి మం డలం పెదలంక పంచాయతీ పెదపట్లపూడి మత్స్య సహకార సంఘ నూతన పాలకవర్గం ఎన్నిక సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులు నడకుదిటి ఏడుకొండలు ఉపాధ్యక్షులు నడకుదిటి వేణు కార్యదర్శి నడకుదిటి శివ మిగిలిన పాలకవర్గ సభ్య లను అభినందించి పాలకవర్గ సభ్యులంతా ఐక్యతతో పనిచేసి మత్స్య సహకార సంఘం అభివృద్ధికి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూట మి ప్రభుత్వం మత్స్యకారులకు బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. గతంలో ఆదరణ పథకం ద్వారా మత్స్యకారులకి వేట పరికరములు వలలు పడవలు 50 సంవత్సరాల నుండి మత్స్యకారులకు పెన్షన్ సదుపాయం కల్పించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడుగు గోపాలం నడకుదుటి గణపతి కొక్కిలిగడ్డ అంజిబాబు కొయ్యల గడ్డ నాగరాజు నడకుదుటి ఆనందారావు నడకుదుటి శారద రావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అత్యంత తీవ్రమైన సమస్య ఆడపిల్లల భద్రత

**ఎమ్మెల్యే కొలికపూడి**



**తిరువూరు, డిసెంబర్ 30, (ఆంధ్రపత్రిక) :**తిరువూరు పట్టణంలోని షాది ఖానా లో సోమవారం కిశోరి వికాసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరువూరు నియోజవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 11 ఏళ్ల నుండి 18 ఏళ్ల వరకు విద్యా, వైద్యం,ఆత్మరక్షణ , బాల్యవివాహాలను అరికట్టుట, లైంగిక వేధింపులు ,వ్యక్తిగత బుతు స్రావ పరిశుభ్రత ,లింగ వివక్ష నైపు ణ్యం ,అంశాలపై వివరించారు. సమాజంలో అత్యంత తీవ్రమైన సమస్య ఆడపిల్ల భద్రత అన్నారు. ఏ కుటుంబం అయినా పిల్లలందరినీ సమానత్వంగా చూడాలి అప్పుడే లింగ వివక్ష రూపుమాపుతుందన్నారు. దేశంలో 60 శాతం మంది మహిళలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే రుచికరమైన ఆహారాన్ని వదిలేయాలి ఆరోగ్యంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. తెల్లగా ఉండే ఉప్పు, బియ్యం, పంచదార ఈ మూడింటి వలన అనారోగ్యమే ఏర్పడుతుందని వీటి నుండి పిల్లలకు దూరంగా ఉంచాలని సూచించారు. తిరువూరులో తక్కువ ధరలు నాణ్యమైన శానిటరీ ప్యాడ్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆలోచన ఉందన్నారు. లైంగిక వేధింపులు లేని సమాజం కావాలని ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు కొడుకులకు నేర్పించాల్సిన అంశం సమానత్వం లేకుండా పెంచాలి. బాల్య వివాహాలు అరికట్టాలంటే ఉద్యోగం వచ్చేవరకు ఆడపిల్లలకు చదివించాల్సిందే అనే అంశాలపై శిక్షణ కేంద్రంలో క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ రవిబాబు, సిడిపిఓ సత్యవతి, ఏపీవో మున్ని, ఎంఈఓ శామ్, మున్సిపల్ కౌన్సిలర్ అబ్దుల్ హుస్సేన్, నాళ్ళ సురేంద్ర, షాది ఖానా కమిటీ చైర్మన్ మస్తాన్, మైనార్టీ నియోజవర్గ నాయకులు హాన్ని తదితరులు పాల్గొన్నారు

## మిర్చిరైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలి



**నూజివీడు, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక ):** నూజివీడు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ముసునూరు మండలం, లింగపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో పండిస్తున్న మిర్చి పంటకు నల్లి పురుగు, తామర పురుగులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం సబ్ కలెక్టరుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి నేత చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి పంట రైతులు నల్లి,తామర పురుగులతో నష్టపోతున్న కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు.

మిర్చి పంట ఎకరాకు కౌలుతో కలిపి రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని కానీ సరైన దిగుబ డి రాక రైతులు అప్పులపాలై తనువు చాలించిస్తున్న ప్రభుత్వాలు ఆ పురు గులకు మందు కనిపెట్టి రైతాంగాన్ని ఆదుకుందమనే స్పృహ లేదని విమర్శించారు. నూజివీడు రెవెన్యూ పరిధిలో వెయ్యి ఎకరాల్లో మిర్చి సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, జిల్లా నాయకులు నిమ్మగడ్డ నరసింహా, చంగల వెంకటేశ్వ రరావు, బొప్పుడి రాంబాబు, బొడ్డు పూర్ణ, కొక్కెరపాటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ జూనియర్ కాలేజీని సందర్శించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**ఎ.కొండూరు డిసెంబర్ 30(ఆంధ్రపత్రిక):** తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామములోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సందర్శిం చారు. కాలేజీ లో క్లాస్ రూం లను ,అక్కడ కాలేజీ గ్రౌండ్ ను పరిశీలించి మరియు పిల్లలు అందరూ కాలేజీ కి సక్రమంగా వస్తున్నారా లేదా, క్లాస్ లు ఎలా జరుగుతున్నాయి ఎన్ని గ్రామాలనుంచి పిల్లలు ఇక్కడ చదువుకోవడానికి వస్తున్నారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో కొప్పెరపాడు విద్యార్థి ప్రతిభ



**బల్లికురవ సెప్టెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర స్థాయిలో విజయవాడలో జరిగిన కౌశల్ 2024 క్విజ్ పోటీ నందు బల్లికురవ మండలం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొప్పెరపాడు విద్యార్థి బత్తుల అభిరామ్ టీమ్ రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా తరుపున ఫస్ట్ ర్యాంక్ సాధించి 15,000రు నగదు అవార్డ్‌తో మెమంటో సాధించారు. ఈ కౌశల్ క్విజ్ పోటీ 26.11.24 వ తేదీన పాఠశాల స్థాయిలో జరిగింది. ఈ పరీక్ష నందు 8,9,10 తరగతి విద్యార్థులలో ఒక్కో తరగతి నుండి జిల్లా స్థాయికి 20 మంది విద్యార్థులను సెలెక్ట్ చేయటం జరిగింది. 06.12.24 వ తేదీన జిల్లా స్థాయిలో జరిగిన ఆన్లైన్ క్విజ్ పోటీ నందు జి.ప.ఉ. పాఠశాల కొప్పురపాడు విద్యార్థి బత్తుల అభిరామ్ 10వ తరగతి విభాగంలో, జి.ప.ఉ. పాఠశాల పెసర్లంక విద్యార్థిని యం. తేజశ్రీ 9వ తరగతి విభాగంలో, జి.ప.ఉ. పాఠశాల చందోలు విద్యార్థిని 8 వ తరగతి విభా గం లో ప్రథమస్థానంలో నిలిచారు. ఈ ముగ్గురు బాపట్ల జిల్లా తరపున జరిగిన క్విజ్ పోటీ నందు పాల్గొన్నారు. మొత్తం రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 52 టీమ్స్ పాల్గొనటం జరిగింది. ఈ విజయానికి కారణ మైన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల హెచ్. యం పురంశెట్టి శ్రీనివాస రావు, యస్.యం.సి, గ్రామపెద్దలు, మండల విద్యాశాఖాధి కారులు యం.వస్రంనాయక్, కె.రమేష్ బాబు. మాజీ యస్.యం.సి చైర్మన్ దమ్ము అంజయ్య. అభినందించారు.

# వర్గీకరణ అంటే రాజ్యాంగాన్ని వక్రీకరించటమే!

## క్రిమిలేయర్ అంటే రిజర్వేషన్లకు క్రిమిసాహారక మందు లాంటిది!: సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర్ బాబు



**గుంటూరు, డిసెంబర్ 30 ( ఆంధ్రపత్రిక ):** ఎస్సీలు జనాభా పూర్వకంగా 15 శాతం నుంచి 25శాతం దాకా పెరిగారని, పెరిగిన జనాభా కు తగిన విధంగారిజర్వేషన్ల శాతం పెంచాలని, ప్రముఖ సామాజికవేత్త ఇద్వా ఐడియా సంఘాలు వ్యవస్థాపకులు డాక్టర్ గోళ్ళమూడి విలేకరులతో అన్నారు. సోమవారం గుంటూరు జిల్లా కలెక్టరేట్లో, ఎస్సీ వర్గీకరణ పై నియమించబడ్డ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిస్రాను ఐడియా, ఇద్వా సంఘాల నాయకులు, డాక్టర్ రాజసుందర్ బాబు ఆధ్వర్యంలో కలసి 7 డిమాండ్లపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో డాక్టర్ గోళ్ళమూడి మీడియా ప్రతినిధులతో మాట్లాడు తూ, జనాభా పెరిగిన కూడా, ఎస్సీలకు15% రిజర్వేషన్ ఇస్తున్నారని, పెరిగిన జనాభా కు అనుగుణంగా ఎస్సీ లకు ఇరవై శాతం రిజర్వేషన్ పెంచాలని, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ పెంచాలని, బీసీలకు 37% పెంచాలని ఆ విధంగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలకు 69 శాతం రిజర్వేషన్ పెంచిన విషయాన్ని డాక్టర్ గోళ్ళమూడి గుర్తు చేశారు. ఎస్సీలు పట్ల సమాజంలో ఇంకా అంటరానితనం దారిద్రం కొనసాగుతూనే ఉన్నదని ఇటువంటి దుర్భర పరిస్థితులలో క్రీమిలేయర్ తీసుకువచ్చి వారికి రిజర్వేషన్లు దూరం చేయటం తగదని, క్రీమ్ లేయర్ విధానం ఎత్తివేయకుంటే దేశవ్యాప్తంగా దళితులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తారని అన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కులగణన శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించి మాల మాదిగల జనాభా వివరాలు సేకరించాల్సి ఉందని సచివాలయాల్లో వారు ప్రకటిస్తున్న కుల గణన విషయాలు తప్పులు తడకగా ఉన్నాయని, ఎస్సీ మాలలను క్రిస్టియన్ గా చూపుతున్నారని ఆ విధంగా మాళ్లను రిజర్వేషన్లకు దూరం చేసే ప్రక్రియ నడుస్తుందని తక్షణమే ఏకసబి కమిషన్ దీనిపై చర్యలు కు పూనుకొని సరైన వివరాలు సేకరించాలని విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ క్రీమ్ లేయర్ రిజర్వేషన్ల విధానాలను జాకీలు లేకుండా పార్లమెంటు ముందు చర్చకు పెట్టాలని డాక్టర్ రాజా సుందర్ బాబు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఓ రంగులు ఉద్యోగాల సంఖ్య తగ్గిన సందర్భంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ విధానంపై ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డాక్టర్ గొళ్ళమూడి విజ్ఞప్తి చేశారు. తొలుత స్థానిక అంకమ్మ నగర్ లోని ఇద్వా కార్యాలయం నుండి వందలాది కార్యకర్తలతో, రిజర్వేషన్లు పెంచాలని, కోరుతూ ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు చేరుకున్నారు. ఈ ర్యాలీలో మరియు చైర్మన్ కలుసుకున్న వారిలో కే సుశీల,పల్నాడు జిల్లా జి పద్మ సుకుమారిబాపట్ల జిల్లా, బురదగుంట సామ్రాజ్యం, గుంటూరు జిల్లా ఇద్వా సంఘ నాయకులు, ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య క్షత్రియులచే ముద్రించబడిన ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**విజయవాడ, డిసెంబర్ 30 ( ఆంధ్ర పత్రిక):** సోమవారం నాడు విజయ వాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు ( ఎక్స్‌యంపీ )చే ఆంధ్రప్రదేశ్ ఆర్య క్షత్రియ సంక్షేమ సంఘం వారిచే ముద్రిం చబడిన ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యంయల్ ఎ గద్దె రామ్మోహన్ రావు మాట్లా డుతూ మీ ఆర్య క్షత్రియలకు మా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఏ అవసరమైనను నిస్సంకోచంగా వచ్చి కల వచ్చని , మీ ఆర్య క్షత్రియులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్య క్షత్రియ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భువనగిరి వెంకట గణేష్ , రాష్ట్ర కోశాధికారి పాతర్లపాటి వీరభద్ర దివాకర్ రావు , రాష్ట్ర కార్యదర్శి దామా త్రినాథ్ కుమార్ , కార్యవర్గ సభ్యులు వరాటి రామోజీ వర్మ , భైరవి గంగాధర్ రావు , వేల్లాల వెంకటేశ్వరరావు , వరాటి లక్ష్మోజీ వర్మ , కేతువరపు సూర్య దుర్గారావు మొదలగువారు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

### పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్...



**బంటుమిల్లి, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలియజేశారు. సోమవారం నాడు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో జరిగిన పెడన నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కాగిత, ప్రస్తుత సమాజంలో మీడియా పెద్దన్న పాత్ర పోషిస్తుందని, తప్పు చేసే రాజకీయ నాయకుడైన, అధికారులైన ఎలక్ట్రానిక్ మీడియా ప్రభావంతో తప్పు చేయడానికి వెనకడుగు వేస్తారని, అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్ కోసం పాత్రికేయులు తమ వంతు బాధ్యతను నిర్వహించాలని కాగిత పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని నలుమూలల ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి సత్వరమే తీసుకుని వచ్చి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చేయడంలో పాత్రికేయులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎన్నో సంవత్స రాలుగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల నివేసిన స్థలాలు, ఇంటి నిర్మాణం విషయమై తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు ఎస్ఎస్ఆర్ ఆంజనేయులు, తన పాత్రికేయ వృత్తిలోని అనుభవాలను, ఈ వృత్తి లోని లోటుపాట్ల గురించి సవివరంగా పాత్రికేయ మిత్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పంచకర్ల సురేష్. బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు బంటుమిల్లి మండలం టిడిపి అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు . బంటుమిల్లి మండల డీసీ చైర్మన్ బోర్రా కాశీ విశ్వేశ్వరరావు బంటుమిల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణవేణీ సతీష్. ఎంఈఓ త్రిపుర సుందరి దేవి. ఎంఈఓ 2 వెంకటేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ పూర్ణ చంద్రరావు, సెయింట్ జాన్స్ పాఠశాల కరస్పాండెంట్ సాబుజాన్ కొమ్మారెడ్డి పాఠశాల కరస్పాండెంట్ కొమ్మారెడ్డి కిషోర్,బంటుమిల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాళ్ల సోమశేఖర్, కృత్తివెన్ను మండల పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, పెడన మండల పార్టీ అధ్యక్షుడు చలపాటి ప్రసాద్, ములపర్రు నీటి సంఘం ప్రెసిడెంట్ చింత వెంకటేశ్వరరావు సీని యర్ పాత్రికేయులు యూ పీ ఆర్ విట్టల్, పాలడుగుల వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు సుజ్ఞానం మహేష్, బిజెపి నాయకులు మురాల వెంకటే శ్వరరావు. సుజ్ఞానం భాషు, మరియు పెడన నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## మాదిగ ఉపకులాల ప్రజలందరికీ రిజర్వేషన్ ఫలాలు అందేలా కృషి చేయాలి

### స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యేసు బాబు మాదిగ



**గుంటూరు , డిసెంబర్ 30( ఆంధ్రపత్రిక ):** గుంటూరు కలెక్టరేట్ కార్యాలయంలో ఏపీ ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిటీ లో ఉన్న మిశ్రా ని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యేసు బాబు మాదిగ, మంద కృష్ణ మాదిగతో సహా కలవడం జరిగింది. నూతన సంవత్సరంలో ఈ వర్గీకరణ మేలును మాకు చేయాలనీ కోరారు. ఒక్క మాదిగ కులానికే కాకుండా మిగిలిన ఇతర కులాలకు కూడా ఇది ఎంతో వుపయోగకరము అని అన్నారు. కాబట్టి అందరికి మేలుచేసే విధంగా ఉన్న ఈ వర్గీకరణను ప్రభుత్వం వారు అలాగే మిశ్రా ముందుకు తీసుకు వెళ్లి అమలు జరిగిలాగా కృషి చేయాలనీ కోరారు. కొన్ని లక్షల కోట్ల జనాభా సంఖ్యలో ఉన్న మాదిగ మరియు మాదిగ ఉపకులాల ప్రజలందరికీ రిజర్వేషన్ ఫలాలు అందాలని విద్యా ఉద్యోగ రాజకీయాలలో అత్యున్నత స్థానంలో ఉండాలని ఆలోచన కలిగి ఎన్నో ఒడిదుడుకులను దాటుకుంటూ పోరాటాలు చేస్తూ మాదిగ మరియు మాదిగ ఉప కులాల బాధను సుప్రీంకోర్టు ధర్మాస్నానికి తెలియపరిచారు దాని ఫలితమే రిజర్వేషన్ ఫలాలను జనాభా ప్రాతిపత్తి కింద వర్గీకరణ జరిగించి 59 కులలలో ఉన్న ప్రజలందరికీ న్యాయం చేయమని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని దాని పరిగణలోనికి తీసుకొని మాదిగ ఉప కులాల అందరికీ రాజ్యాంగ ఫలాలు అందే విధంగా కృషి చేయాలని కోరారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ, నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ్ మాదిగ, వనౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ, వన్ టౌన్ ఉపాధ్యక్షులు ఆరుమళ్ళ చెంచు మాదిగ, టూ టౌన్ ఉపాధ్యక్షులు ఇనుబర్ల సురేష్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు శివమ్మ. ఉపాధ్యక్షులు కమలమ్మ తదితరులు కలిశారు.

## బల్లికురవలో జనవరి 3న మండల సర్వసభ్య సమావేశం



**బల్లికురవ, డిసెంబర్ 30 (ఆంధ్ర పత్రిక):** బల్లికురవ మండల సర్వసభ్య సమావేశాన్ని జనవరి మూడో తేదీన నిర్వహిస్తున్నట్లు బల్లికురవ మండల ఎంపీడీవో కుసుమ కుమారి తెలిపారు. జన వరి 3వ తేదీ బుధవారం ఉదయం 10:30 కు నిర్వహించనునట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు. అలాగే ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు కూడా హాజరు కావాలన్నారు.

## జాతీయ అండర్ 16 కబడ్డీ విజేతలు బాలుర విభాగంలో మధురై,మహిళా విభాగంలో తమిళనాడు




**ఆగిరిపల్లి, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక):** జాతీయ అండర్ 16 కబడ్డీ పోటీలలో బాలుర విభాగంలో మదురై, బాలికల విభాగంలో చెన్నై టీములు ప్రథమ స్థానాలు కైవసం చేసుకున్నాయి. మండలంలోని తోటపల్లి హీల్ పారడైజ్ లో హెచ్.సి.ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న రెండు రోజుల "స్పోర్ట్స్ ఫర్ చేంజ్" కబడ్డీ పోటీలు సోమవారంతో ముగిసాయి. ఈ పోటీలలో తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మరియు ఆంధ్రప్రదేశ్ నుండి అండర్ 16 బాల బాలికల జట్లు పాల్గొనగా,బాలుర విభాగంలో మదురై జట్టు ప్రథమస్థానం, చెన్నై జట్టు ద్వితీయ స్థానం, బెంగళూరు జట్టు తృతీయ స్థానం సాధించగా, బాలికల విభాగంలో చెన్నై జట్టు ప్రథమ స్థానం, బెంగళూరు జట్టు ద్వితీయ స్థానం, నాగపూర్ జట్టు తృతీయ స్థానాలు సాధించాయి. పోటీల ముగింపు సమావేశనికి మైక్రాన్ టెక్నాలజీస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ మాకినేని శివ ముఖ్య అతిధిగా పాల్గొనగా, హెచ్.సి.ఎల్. ఫౌండేషన్ స్పోర్ట్స్ అసోసియేట్ మేనేజర్ బి.ఆర్. నంద గోపాల్ సభాధ్యక్షత వహించారు. మాకినేని శివమాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృడత్వం, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించి సామాజిక స్పృహ, సాంస్కృతిక అవగాహన, జీవన విధానంలో మార్పును కలుగచేస్తాయన్నారు. ఈ కార్యక్రమములో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేరు సత్య ప్రసాద్, హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ఆసియన్ గేమ్స్ బంగారు పతక గ్రహీత కళ్యాణి,హీల్ స్పోర్ట్స్ వాలంటీర్లు బి. సుధాకర్, ప్రొఫెసర్ కిషోర్, ఎ.వి.కృష్ణా రావు,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యామ్ సుధాకర్, ఎ.కె.ఎఫ్.ఐ ప్రతినిధి కృష్ణమూర్తి, హీల్ ప్రిన్సిపాల్ బి.సాయిబాబు, హీల్ క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్, పాల్గొన్నారు.

## ఐఎంఏ అభివృద్ధికి డాక్టర్ నరేంద్రరెడ్డి సేవలు అభినందనీయం



**గుంటూరు , డిసెంబర్ 30 ( ఆంధ్రపత్రిక ):** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అభివృద్ధి కి, గుర్తింపు తీసుకువచ్చేందుకు డాక్టర్ నరేంద్ర రెడ్డి అందించిన సేవలు అభినందనీయమని ఐఎంఏ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఆర్ వి అశోకన్, డాక్టర్ అనిల్ కుమార్ జె నాయక్ పేర్కొన్నారు. ఐఎంఏ జాతీయ ఉత్తమ కార్యదర్శిగా సీనియర్ జాయింట్ రిప్లేస్మెంట్ సర్జన్, సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి అవార్డు అందుకున్నారు. 2023-2024 సంవత్సరానికి గాను గుంటూరు బ్రాంచ్ ను అన్ని విభాగాలలో ఉత్తమ పనితీరు కనపరిచేలా తీర్చిదిద్దినందుకు గాను డాక్టర్ బూసిరెడ్డికి ఈ అవార్డు దక్కింది. ఇటీవల హైదరాబాదులో రెండు రోజులు పాటు జరిగిన ఐఎంఏ జాతీయ సమావేశాల్లో భాగంగా శనివారం రాత్రి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఆర్ వి అశోకన్, డాక్టర్ అనిల్ కుమార్ జే నాయక్ తదితరుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ నేతలు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా డాక్టర్ బూసిరెడ్డి అనేక కార్యక్రమాలను చేపట్టి గుంటూరు బ్రాంచ్ కు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చారని అన్నారు.

గుంటూరు బ్రాంచ్ చరిత్రలో నిలిచిపోయేలా డాక్టర్స్ దివాళి సెలబ్రేషన్స్, ఇఫ్తార్ విందు, ఆర్ జి కర్ నిరసన కార్యక్రమా లను తనదైన శైలిలో నిర్వహించారని గుర్తు చేశారు. విజయవాడలో జరిగిన కని విని ఎరుగని వరద బీభత్స సమయంలో డాక్టర్ నరేంద్ర రెడ్డి నేతృత్వం లోని గుంటూరు బ్రాంచ్ అందించిన ఆర్థిక, మౌలిక సేవలు ఒక మైలురా యిగా నిలిచిపోతాయని కొనియాడారు. డాక్టర్ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఐఎంఏ సభ్యులందరి సహకారంతో గుంటూరు బ్రాంచ్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం జరిగిందని సహకరించిన ప్రతి ఒక్కరికి సందర్భంగాఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తలే నా కుటుంబం

### ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు ,డిసెంబర్ 30 ( ఆంధ్రపత్రిక ):** పార్టీ ఆవిర్భావం నుంచి తనతో పాటు కలిసి జెండా భుజాన మోస్తున్న కార్యకర్తలే తన కుటుంబమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. వారికి ఏ చిన్న కష్టమొచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఇది తమ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చూపిన బాటగా ఆయన వెల్లడించారు. తీవ్ర అనారోగ్యంతో ఓల్డ్ క్లబ్ రోడ్డులోని మారుతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 52వ డివిజన్ చంద్రయ్యనగర్‌కు చెందిన వైసీపీ సీనియర్ కార్యకర్త డాంద్రపాటి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పరామర్శించారు. సోమవారం ఆసుపత్రికి వెళ్ళి ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయనకు వైద్య సేవలు అందజేస్తున్న డాక్టర్ దీప్తితో అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడి ఆయన ఆరోగ్యంపై వాకబు చేశారు. అనంతరం ఆర్థిక సాయం అందజేసి ఆందోళన చెందవద్దని మనో ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుంచి చంద్రశేఖర్ పార్టీ కోసం నిజాయితీగా పని చేశారని తెలిపారు. సామాన్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ నిస్వార్థంగా పార్టీ కోసం, జగన్ సీఎం కావడం కోసం కష్టపడ్డారని చెప్పారు. తమ పార్టీలో ఇలాంటి కార్యకర్తలకే పెద్ద పీట అని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అన్న తేడా లేకుండా తామంతా కలిసి మెలిసి ఒకే కుటుంబంలా జీవిస్తామని చెప్పారు. ఒకరికొకరం అండగా నిలుస్తూ అంతిమంగా జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రి చేయడమొక్కటే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యాట్ల రవి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, మంత్రి మహానంది, స్టాలిన్ బాబు, స్థానికులు మట్టిగుంట ప్రసన్న, మందగొర్ల గోపీ కిషోర్ యాదవ్, మొగిలి ఆంజనేయులు, విజయ్, చల్లా హరి నెహ్రూ, నాని, దుర్గ పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి: చప్పిడి వీరయ్య



**అద్దంకి, డిసెంబర్ 30(ఆంధ్రపత్రిక):** రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో,మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థులకు పరీక్ష మోడల్ పేపర్ బుక్స్ అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని పేర్కొన్నారు. శేషరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు కార్యదర్శి మురళీ సుధాకరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి కష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చని చదివిన పాఠశాలకు తల్లితండ్రులకు పేరు తేవాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరావు మాట్లాడుతూ గతంలో కూడా రోటరీ వారు తమ పాఠశాలకు సైకిళ్ళు, పుస్తకాలు అందించారని, ఈ సంవత్సరం కూడా ఎస్ ఎస్ సి విద్యార్థులకు మోడల్ పేపర్ బుక్స్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటర అధ్యక్షులు చప్పిడి వీరయ్య కార్యదర్శి మురళీ సుధాకరరావు, యోగా గురువు శేషారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు విద్యా కమిటీ ఛైర్మెన్ భీమని కృష్ణ మూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు రమేష్ వెంకటరావు వెంకట లక్ష్మీ దేవి పద్మావతి లావణ్య పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన అవసరం

### ఏ పి హైకోర్టు న్యాయవాది అనుపమ దార్ల



**గుంటూరు , డిసెంబర్ 30 ( ఆంధ్రపత్రిక ):** సాంకేతిక యుగంలో ప్రతి వ్యక్తి సాధా రణ జీవితంలో ఇంటర్నెట్ వాడకం ఒక భాగమైందని, వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకుకోవడం ద్వారానే సైబర్ నేరాల నుండి రక్షణ పొందవచ్చని ఏ పి హైకోర్టు న్యాయవాది అనుపమ దార్ల పేర్కొన్నా రు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ , జె.సి. ఇంజనీరింగ్ కళాశా లలో సోమవారం నావిగేటింగ్ ది డిజిటల్ వరల్డ్ ఎసెన్షియల్ టిప్స్ ఫర్ సై బర్ సెక్యూరిటీ అండ్ ఆన్లైన్ సేఫ్టీ అనే అంశంపై జరిగిన సెమినార్ కు ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని సైబర్ నేరాలకు గల కారణాలను, సైబ ర్ చట్టాలపై అవగాహనను తెలుపుతూ వాటి నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్ ఫోన్ యాప్ అప్లికేషన్స్ డౌన్ లోడ్ ప్రక్రియలో మన పూర్తి వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వడం జరుగుగుతుందని, ఆన్ లైన్ ద్వారా మనం శోధించే సమాచారానికి అనుగుణం మన అవసరాలను సైబర్ నేర గాళ్లు గ్రహించి, ప్రభుత్వ పథకాలు, ఉద్యో గాల నియామకం, క్రెడిట్ కార్డ్స్ తదితర వాటిపై ఆశ పెడుతూ నేరాలకు పాల్పడటమే కాకుండా పోలీస్ వేషధారణలతో డిజిటల్ అరెస్ట్ లు అని భయ భ్రాంతులకు గురి చేస్తూ డబ్బును వసూలు చేయడం జరుగుతున్నదని, ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు 1930 కి కాల్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచా రాన్ని త్వరితగతిన ఒక గంట లోపు అందించ గలిగితే బాధితునికి జరిగి న ఆర్థిక నష్టాలను రక్షించుకోవడానికి వీలు ఉంటుందని ఆమె పేర్కొ న్నారు. పేస్ బుక్, ట్విట్టర్, వాట్స్ అప్ వంటి ఆన్లైన్, యాప్ల ద్వారా ఇతరు లకు భాధ కల్గించే విధంగా పోస్ట్ లను పెట్టడం వంటివి కూడా సైబర్ నేరం క్రింద పరిగణలోకి వచ్చి శాఖాపరమైన శిక్షకు గురి అయ్యే అవకా శం ఉం టుందని పేర్కొన్నారు. విద్యా ర్థులు సైబర్ నేరాలను అరి కట్టడంలో ఉప యోగపడే సులభతరతర మార్గాలను శోధించాలని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. విద్యా ర్థులు సైబర్ నేరాలకు గల కారణాలను సామాన్య ప్రజలకు తెలుపుతూ, తమ నిత్య కార్యక్రమాలను, భావ వ్యక్తీకరణను సోషల్ మీడియా ద్వారా పంచుకోవడాన్ని పూర్తిగా నియంత్రించుకోవడం మంచిదని కళాశాల సెక్ర టరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొం డబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ కళాశాల అకడమిక్ అండ్ ఆర్,డి డైరెక్టర్ డా: కె.రవీ ంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ ,అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, అవేరా ఎలక్ట్రిక్ చందన, డా. సుదీప్తి వర్ధన్, డా.స్వర్ణ శ్రీ పాల్గొన్నారు.

## సీఎస్ గా బీసీ బిడ్డ విజయానంద్ నియామకం పట్ల హర్షం



**కలిదిండి, డిసెంబర్ 30( ఆంధ్రపత్రిక):** రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బీసీ సామాజికవర్గానికి చెందిన అధికారికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి పదవిలో నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీల పట్ల తనకున్న నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు కలిదిండి ఏలూరు జిల్లా కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన సీఎస్ గా బీసీ బిడ్డ విజయానంద్ ను నియ మించినందుకు సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి సవితమ్మకు గురు మూర్తి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీలకు అండగా నిలిచి, బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మరియు ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే అన్నారు. బీసీల పట్ల సంపూర్ణ విశ్వాసంతో 8 మందికి మంత్రి పదవులను కేటాయించడంతో పాటు, బీసీ బిడ్డకు కీలకమైన ముఖ్య కార్యదర్శి పదవీ బాధ్యతలు అప్పగించి, రాష్ట్రంలో బీసీ జాతులందరిలో ఒక నమ్మకాన్ని, నూతన ఉత్తేజాన్ని, ఆశలను చిగురింపజేసిన సీఎం చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, ధన్యవాదాలు తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో బీసీ నేతలకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం లభిస్తోందని, బీసీ సీనియర్ నేత చింతకాలయ అయ్యన్న పాత్రుడికి శాసన సభ స్పీకర్ గా, కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రిగా అవకాశమిచ్చారన్నారు.

ప్రస్తుత తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బీసీ నేత పల్లా శ్రీనివాస్, రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు, టీటీడీ ఈవో శ్యామల రావు కూడా బీసీలు కావడం తమకెంతో గర్వకారణ మన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఏనాడూ బీసీలను ఖాతరు చేయలేదని, బలహీన వర్గాల పట్ల నిర్దయగా వ్యవహరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోపనాతి వెంకటేశ్వరరావు తెలుగు దేశం పార్టీ బీసీ నాయకులు అండ్ రాజు కాశీపతి బొమ్మిడి వడ్డికాసులు మోకా రామారావు తిరుమల శెట్టి రామారావు తిరుమాని వీర్రాజు అంద్రాజు నరసింహామూర్తి బొమ్మిడి రాముడు పొన్నాల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు



## క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ
## ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అమరావతి,డిసెంబరు 30 (ఆంధ్రపత్రిక) :** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీలో పలు ప్రాజెక్టలను ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు రూపకల్పన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. పెట్టుబడులు ఏపీకి రావడం వల్ల 2,63,411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ కడుతన్నాయి. ఎస్ఐపిఎస్ సమావేశంలో పెట్టుబడులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీవైపు పయనిస్తుందని తెలిపారు. ఏపీ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందన్నారు. యూనిట్ విద్యుత్ ధర రూ.5.18 నుంచి రూ.4.80కు తగ్గించడం లక్ష్యమని చెప్పారు. యూనిట్ విద్యుత్ ధర తగ్గించేందుకు వినూత్న యోచనలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన ఉంటుందని తెలిపారు. అధికారులు తమ పనితీరుతో ప్రజలను మెప్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దేశ, విదేశీ కంపెనీలు సైతం క్యూ కట్టాయి. అందులోభాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి లూలు సంస్థ వెళ్లి పోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తన సంస్థలను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. అయితే వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి వచ్చింది లేదు. అలాగే లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు తరలి వెళ్లారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.

## ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట జరుపు పర్యటనా కార్యక్రమము



**ఒంగోలు,డిసెంబరు 30 (ఆంధ్రపత్రిక):** ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి 31-12-20 24 మరియు 01-01-2025 తేదీలలో జరుపు పర్యటనా కార్యక్రమము

**31-12-2024**

07.00 సా - ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటు లో వుండుట.

08.00 సా - ఒంగోలులో జరుగు స్థాని క కార్యక్రమాలలో పాల్గొనుట.

11.30 రా - ఒంగోలు లాయరుపేట లోని సాయిబాబా గుడిలో 2025 నూత న సంవత్సర సందర్భంగా నిర్వహించు హారతి కార్యక్రమంలో పాల్గొనుట.

01-01-2025

08.00 ఉ - ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో వుండుట.

09.30 ఉ - ఒంగోలులో రామనగర్ రెండవ లైనులో మాగుంట అభిమానులు నిర్వహించు 2025 నూతన సంవత్సర వేడుకలో పాల్గొనుట.

03.00 సా - ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుండుట.

## ఎట్టకేలకు తెలంగాణ ప్రతినిధులకు గౌరవం
### పాక్షికంగా లేఖలకు అనుమతి: ఛైర్మన్



**అమరావతి,డిసెంబరు 30 (ఆంధ్రపత్రిక) :** తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించడంపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలను అనుమతించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించారని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. సోమవారం సీఎంతో బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చంద్రబాబుతో చర్చించారు. వారానికి నాలుగు సిఫార్సు లేఖలు అనుమతించేందుకు చంద్రబాబు అంగీకరించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. వారానికి రెండు బ్రేక్ దర్శనాలు, రెండు రూ.300 దర్శనానికి సంబంధించిన లేఖలు అనుమతించేందుకు సీఎం అనుమతి ఇచ్చారని బీఆర్ నాయుడు వెల్లడిరచారు.

## తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం

**తిరుపతి, డిసెంబర్30(ఆంధ్రపత్రిక) ;:** తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల రద్దీ సాదారణంగా ఉంది. సోమవారం వెంకన్న స్వామిని దర్శించుకునేందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఒక కంపార్టుమెంట్ లోనే భక్తులతో వేచి ఉన్నారు. ఈ క్రమంలో టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి కేవలం 6 గంటల సమయం మాత్రమే పడుతుంది. కాగా, ఆదివారం వెంకన్న స్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. నిన్న శ్రీవారిని 84,950 మంది భక్తులు దర్శించుకుని ముక్కులు తీర్చుకున్నారు. 21,098 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. టిటిడి హుండీ ఆదాయం రూ.3.8 కోట్లుగా ఉందని అధికారులు వెల్లడిరచారు.



## ఘనంగా సుశాంత్ జన్మదిన వేడుకలు
### ఆశీర్వదించిన తాతయ్య నానమ్మ

**విజయవాడ డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక) ;** భవ్య పార్టీ హాల్ లో వల్లభ దాసు సుశాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగడం వారి వీధి సూర్యారావుపేటలో ఉన్న భవ్య పార్టీ హాలులో ఉల్లాసభరితంగా నిర్వహిం చారు. విచ్చేసిన అతిధులు, బంధుమిత్రులను పార్టీ హాల్ ఆకట్టుకుంది. సుశాంత్ తాతయ్య నాన్నమ్మలు విచ్చేసిన అతిధులకు చక్కటి విందు ఏర్పాట్లు చేశారు. తాతయ్య నానమ్మ వల్లభ దాసు మాధవరావు విజయలక్ష్మిలు సుశాంత్ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, చక్కని విద్యాబుద్ధులతో వల్లభ దాసు వంశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుశాంత్ తల్లి హిమబిందు, బంధుమిత్రులు పాల్గొని సుశాంత్ ని ఆశీర్వదించారు. విద్యలో చక్కని ప్రతిభ కనబరిచి, అందరినీ ఆప్యాయంగా, పలకరించే సుశాంత్ చురుకైన వాడని బంధుమిత్రులు కొనియాడి మున్ముందు సుశాంత్ ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూ ట్యూబర్స్ చిరు న్యాచరల్ స్టార్, నాని విజయవాడ అబ్బాయ్, సీతా రామ రాజు, మస్తాన్ భాయ్ గుంటూరు హాసిని ఆఫీషియల్స్ 99 తదితరులు పాల్గొన్నారు.





2024 సంవత్సరం ముగింపు సందర్భంగా విజయవాడ స్కైస్కేప్‌లో సూర్యాస్తమయ దృశ్యం
ఆంధ్రపత్రిక ఫొటో : సిహెచ్.విజయభాస్కర్

## లక్ష్మీకటాక్షం కోసం ఐశ్వర్య దీపాలు





**గవర్నర్‌పేట, డిసెంబరు 30 (ఆంధ్రపత్రిక) :** లక్ష్మీదేవికి అంకితం చేయబడిన మార్గశిర మాసంలో అమావాస్య సోమవారం రోజు (సోమవతి అమావాస్య), లక్ష్మీ కటాక్షం కోసం లెనిన్ సెంటర్లోని శ్రీషిర్డినాగసాయిబాబా, నాగమానసాదేవి అమ్మవారి మందిరంలో నాగమానసాదేవి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతానం కోసం, ఆయురారోగ్యాల కోసం, స్త్రీ సౌభాగ్యం కోసం మహిళలు అమావాస్య సంధ్యా వేళలో మందిరం ఈశాన్య దిక్కులో గోవు నెయ్యితో ఐశ్వర్య దీపం వెలిగించారు. ఐశ్వర్య దీపం వెలిగించడం వల్ల శుభ యోగాలు కూడా ఏర్పడతాయని, దేవతలు, పూర్వీకుల అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసం. జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోయి కుటుంబ జీవితంలో ఐక్యత పెరుగుతుందన్న విశ్వాసంతో భక్తులు చీమలకు పంచదార కలిపిన పిండిన తినిపించారు. మందిర వ్యవస్థాపక అద్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి





శ్రీ శ్రీ శ్రీ దత్త పీఠంలో శ్రీ గణపతి సచ్చితానంద స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు తీసుకొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి
శ్రీ శ్రీ శ్రీ దేవ, దేవ, దత్త.
దేవుని అనుగ్రహముతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి
రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు,డిసెంబరు 30 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు పట్టణంలో నిర్మించిన దేవ, దేవ దత్త ఆశ్రమంలో గల శివాలయ పునర్నిర్మాణానికి విశిష్ఠ అతిథిగా విచ్చేసిన అవధూత దత్త శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారిని రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం దత్త ఆశ్రమం ప్రాంగణంలో నిర్మించిన దేవ, దేవ, దత్త, స్వామివారిని,మహాగణపతి వారిని, ఆనంతేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వేదపండితులు, శ్రీ శ్రీ దత్త విజయానంద స్వామివార్ల ఆశీర్వచనం తీసుకొన్న మంత్రి మాట్లాడుతూ దత్త స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దేవ, దత్త స్వామి అనుగ్రహముతో ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్వామి వారి ఆలయ అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారం అందిస్తామన్నారు.దత్త స్వామి వారి అనుగ్రహముతో కూటమి ప్రభుత్వం ద్వారా అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత తమదేనన్నారు. స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు ను కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశామని,ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూమన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం జనసేన కూటమి ప్రతినిధులు, నాయకులు, భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొందారు.

## సీనియర్ పాత్రికేయులు సామాజిక సేవకులు
### ఎస్.ఎస్.ఆర్. "బయోగ్రఫీ" ఆవిష్కరించిన ఎం.ఎల్.ఎ.కాగిత కృష్ణ ప్రసాద్





**బంటుమిల్లి, డిసెంబర్ 30 (ఆంధ్రపత్రిక) :** తన నియోజక వర్గంలో ఉన్న ఎలెక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పెడన నియోజక వర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ హామి ఇచ్చారు. బంటుమిల్లి రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ భవనంలో సోమవారం ఉదయం 11.30 గంటలకు సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఎలెక్ట్రానిక్ ప్రింట్ మీడియా పాత్రికేయు ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనే యులు "బయోగ్రఫీ" ఎం.ఎల్. ఎ.కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

బంటుమిల్లి బాచ్ అసోసియేషన్ అధ్యక్షులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాం బాబు), బంటుమిల్లి ఎం.పి.పి. వి. చిన బాబు, బంటుమిల్లి డి.సి. ఛైర్మన్ కాశీ విశ్వేశ్వర రావు, బంటుమిల్లి సెయింట్ జాన్స్ అకాడమీ అండ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సాబు జాన్, కొమ్మా రెడ్డి కిషోర్, బంటు.మి.ల్లి, కృత్తివెన్ను మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, ఒడుగు తులసీ రావు, సీనియర్ పాత్రికేయులు పి.వి. వేంకటేశ్వర రావు, బి. రాధా కృష్ణ, సూర్య దిన పత్రిక మచిలీపట్నం బ్యూరో కె. సతీష్, పాత్రికేయులు కాగిత రాం బాబు, పెడన ఎలెక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పి. రమణ, సుజ్ఞానం సతీష్, రిటైర్డ్ ఎ.ఎస్. ఐ. పరిమి కామేశ్వర రావు, పాత్రికేయులు వరద రాజులు, సత్యనారాయణ, పెడన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలపాటి ప్రసాద్, బంటుమిల్లి మండల డిప్యూటీ తహసీల్దార్, ఎం. ఇ. ఓ తదితరులు పాల్గొన్నా రు. తొలుత దివంగత పత్రికేయులు మల్లిఖార్జున రావు (ఈనాడు మచిలీపట్నం స్టాఫ్ రిపోర్టర్), కామ్రేడ్ పోసిన మోహన్ రావు, ఈదా రాంబాబు, అంగలూరి శ్రీనివాస రావు తదితరులకు సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు సంతాప ప్రకటన చేశారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com